శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## జిల్లాలో ఎటువంటి ప్రాణనష్టం ఆస్తినష్టం జరగలేదు



**ముత్తుకూరు, డిసెంబర్6, ప్రభాతవార్త** తమ ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనుల ఫలితాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని, గతంలో ముంపుకుగురైన కాలనీలన్నీ ఈసారి నీట మునగలేదని, గ్రామాల్లో నిర్మించిన సిమెంట్‌రోడ్లు, సైడు కాలువల వలన వర్షపునీరు సాఫీగా వెళ్లడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పాయని రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి చెప్పారు. మిచౌంగ్ తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో రెండోరోజు మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పర్యటించారు. తొలుత ముత్తుకూరు మండలం బ్రహ్మదేవం విద్యుత్ సబ్‌స్టేషన్‌ను పరిశీలించి అన్ని గ్రామాల్లో శరవేగంగా విద్యుత్ పునరుద్ధరించాలని అధికారులను మంత్రఇ ఆదేశించారు. అనంతరం ముత్తుకూరు ఎస్టీ కాలనీలో పర్యటించి, గిరిజనులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో మట్టిరోడ్డు కనిపించకుండా సిమెంటు రోడ్లు వేసామని, సైడు కాలువలు నిర్మించామని, దీంతో వర్షపునీరు నిలబడి ప్రజలు ఇబ్బందులు పడే పరిస్థితులు చాలా తక్కువగా కనిపించాయని చెప్పారు. గతంలో పునరావాస కేంద్రాలుఏర్పాటు చేస్తే వేల సంఖ్యలో ప్రజలు తరలించాల్సి వచ్చేదని, అప్పుడు ఆ పరిస్థితి లేదని, దీనికి కారణం తాము చేపట్టిన అభివృద్ధి పనులేనని మంత్రి వివరించారు. అలాగే మిచౌంగ్ తుఫాను హెచ్చరికతో జిల్లా యంత్రాంగం చేపట్టిన ముందస్తు అప్రమత్తత చర్యలు వలన జిల్లాలో ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదని చెప్పారు. కొంతమేర వరినార్లు నీటమునిగాయని, ఉధ్యానవన పంటలు స్వల్పంగా దెబ్బతిన్నాయని చెప్పారు. వరినార్లు దెబ్బతిన్న రైతులకు వెంటనే విత్తనాలను సబ్సిడీపై అందజేస్తామని, నష్టపరిహారాన్ని పూర్తిగా అంచనా వేసి అన్నదాతను ఉదారంగా ఆదుకుంటామని ఈ సందర్భంగా మంత్రి చెప్పారు. ఇల్లు నీటి మునిగిన ప్రాంతాల్లో ప్రజలకు ఉచితంగా 25కేజీల బియ్యం, పామాయిల్ ప్యాకెట్, కందిపప్పు కేజీ, ఎర్రగడ్డలు, ఉర్లగడ్డలు కేజీ చొప్పున ప్రతి కుటుంబానికి అందించేలా చర్యలు చేపట్టినట్లు చెప్పారు. బలంగా వీచిన ఈదురు గాలుల వలన విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం కలిగిందని, సెల్‌ఫోన్ల నెట్వర్క్ సమస్యలు ఏర్పడి కమ్యునికేషన్ దెబ్బతిన్నాయని, ప్రజలకు ఇబ్బంది లేకుండా యుద్ధప్రతికన విద్యుత్ పునరుద్ధరణ చర్యలు జరుగుతున్నాయని చెప్పారు. మంత్రివెంట స్థానిక ప్రజాప్రతినిధులు, మండలస్థాయి అధికారులు, రైతులు, స్థానిక ప్రజలు ఉన్నారు.

## తుఫాన్ ధాటికి నష్టపోయిన అరటితోటలు



**వింజమూరు ,డిసెంబర్6, ప్రభాతవార్త :** వింజమూరు మండలంలో సోమ, మంగళవారం మిచౌంగ్ తుఫాన్‌ధాటికి రైతులు సాగుచేసిన అరటి , తమలపాకు తోటలు నేలకొరిగి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. పెనుగాలుల ధాటికి పక్వంలో ఉండే గెలలతో సహా అరటిచెట్లు నేలకొరిగాయి. అరటి రైతులకు అపార నష్టం వాటిల్లింది. తుఫాన్‌ధాటికి దెబ్బతిన్న పంటలను చూసి రైతులు తల్లడిల్లిపోయారు. పంట చేతికొచ్చే సమయానికి ప్రకృతి వైపరీత్యాలు కన్నెర్రచేస్తూ రైతులను నట్టేట ముంచుతున్నాయి. మండలంలో మోటచింతలపాళెం, లెక్కలవారిపాళెం, యర్రబల్లిపాళెం ప్రాంతాల్లో సుమారు 100ఎకరాల్లో అరటితోట దెబ్బతినింది. 20ఎకరాల తమలపాకు తోట దెబ్బతినింది. లక్షలాదిరూపాయలు ఖర్చుచేసి పంటను సాగుచేస్తే ప్రకృతి పగబట్టడంతో నష్టాలపాలయ్యామని రైతులు వాపోయారు. ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

## రైతులుకు మేలు చేకూర్చిన మిచౌంగ్ తుపాన్

**వలేటివారిపాలెం డిశంబరు 6, ప్రభాతవార్త**



మిచౌంగ్ తుఫాను మండలంలో ఒకరిద్దరు మినహా ఎక్కువ మంది రైతులకు మేలు చేకూర్చింది. కేవలం 120మి.మీ వర్షంతో సరిపెట్టుకోవడంతో రైతులు ఊపిరిపీల్చుకున్నారు. మండలంలో 10వేల ఎకరాలలో పొగాకు, 500ఎకరాలకు పైగా మిర్చి, 1600ఎకరాలలో ఎకరాలలో మినుము, 200ఎకాలలో శనగ పంట వేశారు. ఈ నేపద్యంలో కేవలం 120మి.మీ వర్షం కురిసింది. దీంతో ఆయా పంటలకు మేలు చేకూరింది. ఇంతకు మించి వర్షం పడిఉంటే తీవ్ర నష్టం వాటిల్లేదని రైతు నేత అనుమోలు లక్ష్మినరసింహం తెలిపారు. గత సెప్టెంబరు నుంచి వర్షం లేకపోవడంతో పంటలన్నీ బెట్టకొచా ్చయి. ఈ నేపద్యంలో ఈ వర్షం కురవడం ఎంతో మేలు చేకూర్చి నట్లయింది. ఈ నేపద్యంలో బుధవారం మండల వ్యవసాయ అధికారి హేమంత్ భరత్‌కుమార్, ఉద్యానవన అధికారి బ్రహ్మసాయిలు మండలంలోని కూనిపాలెం, కొండసముద్రం నూకవరం తదితర ప్రాంతాలలో పర యటించారు. ప్రస్తుతం మినుమ పూతపిందె దశలోనూ, శనగ ప్రాథమిక దశలోనూ, మిర్చి, పొగాకు పంట దశలోనూ ఉంది. పోకూరులో పర్రె బాబూరావుకు చెందిన 5ఎకరాల మిరప తోట లింగాబత్తిన మాల్యాద్రి, గడ్డం కోటయ్యల రెండున్నర వంగతోటలు వర్షాలకు దెబ్బతిన్నాయని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఏవో భరత్ కుమార్, రైతు నేత లక్ష్మినరసింహం మాట్లాడుతూ ఈ వర్షం రైతులకు మేలు చేకూర్చిందన్నారు. ఇంతకు మించి వర్షం పడితే తీవ్ర నష్టం వాటిల్లేదన్నారు. దీంతో రైతులు ఊపిరిపీలు ్చకున్నట్లయిందని వివరించారు. ఈ కార్యక్రమలో రైతునేత తాటికొండ వెంకటరమణయ్యతోపాటు వ్యవసాయ సిబ్బంది పలువురు రైతులు పాల్గొన్నారు.

## కావలి మున్సిపల్ కమిషనర్‌ని నిలదీసిన ఇందిరమ్మ కాలనీవాసులు

**కావలి, డిసెంబరు 6 ప్రభాతవార్త** కావలి మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్‌కుమార్‌ని స్థానిక ఇందిరమ్మ కాలనీ వాసులు నిలదీశారు. కావలి ఇందిరమ్మ కాలనీని బుధవారం కమిషనర్ సందర్శించారు. ఈ కాలనీకి రోడ్లు, కరెంటు, కాలువలు లేవని, ఏ అధికారి కానీ ఎమ్మెల్యే గాని తమ కాలనీకి రాలేదని కాలనీ వాసులు నిలదీశారు. కనీసం రోడ్లు, కరెంటు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కాలనీలో గత 15 సంవత్సరాలుగా రోడ్లు, కరెంటు లేదని కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. చిన్నపాటి వర్షానికే రోడ్లు బురదమయమై రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందని వాపోయారు. అసలు కరెంటు స్తంభాలు లేవని, ఒకటి, రెండు స్తంభాలు వున్నా ఎక్కువ కనెక్షన్లతో నిండిపోయి ప్రమాదంగా మారాయని తెలిపారు. ఇందిరమ్మ కాలనీలో ఆక్రమణలు ఎక్కువయ్యాయని, రోడ్లు, పార్కులను కూడా ఆక్రమించి ఇళ్లు కడుతున్నారని కమిషనర్‌కు చెప్పారు. మా గోడు పట్టించుకోమని ఎమ్మెల్యే ఇంటికి వెళ్లి విన్నవిస్తే వ్యంగ్యంగా మాట్లాడారన్నారు. మా కాలనీకి ఒకసారి రావాలని ఓ మహిళత అడిగితే నేను వచ్చినప్పుడు మీరు నిద్రపోతున్నారని ఎమ్మెల్యే నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారన్నారు. రోడ్లు, కరెంటు స్తంభాలు వేసిన తర్వాతే గడపగడపకు రావాలని ఎమ్మెల్యేను కోరామని తెలిపారు. రోడ్లు, కరెంటు స్తంభాలు ఏర్పాటు చేసేలా కృషి చేస్తామని వారికి కమిషనర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి తొలుత మిచౌంగ్ తుఫాన్ వల్ల నీట మునిగిన వికలాంగుల కాలనీని కమిషనర్ సందర్శించారు. జలమయమైన వికలాంగుల కాలనీ వాసులకు తక్షణ సహాయం అందించాలని సచివాలయ సిబ్బందిని ఆయన ఆదేశించారు. నీటిని బయటకు పంపేందుకు ప్రొక్లెయిన్ సహాయంతో కాలువలు తీయాలని సిబ్బందికి తెలిపారు. ఈ కాలనీలో మూడు రోజులుగా నీరు చేరి పూర్తిగా జలమయమైనా ఎవరు పట్టించుకోలేదని వికలాంగుల కాలనీ వాసులు ఆయనకు చెప్పారు. కరెంటు లేక, తాగునీరు లేక, తినడానికి తిండి లేక అవస్థలు పడుతున్నామని కమిషనర్‌కు మొరపెట్టుకున్నారు. మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తుఫాన్ కారణంగా అరటి, తమలపాకు తోటలకు నష్టం

**కోవూరు, డిసెంబరు 6 ప్రభాతవార్త :**



బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి కారణంగా కురిసిన భారీ వర్షాలకు కోవూరు మండలం ఇనమడుగు, లేగుంటపాటు ప్రాంతాల్లో అరటి, తమలపాకు తోటలకు భారీ నష్టం చేకూరింది. ప్రధానంగా వాయువేగంతో వీచిన గాలులకు ఎక్కడికక్కడ తోటలు ధ్వంసమయ్యాయి. ఉద్యావన శాఖ అధికారులు పరిశీలించి తమకు జరిగిన నష్టాన్ని అంచనా వేయాలని ఈ సందర్భంగా రైతులు కోరారు. ఆరుగాలాలు కష్టించి పనిచేసి కౌలుకు తెచ్చుకున్న భూముల్లో వేసి పంటలకు ఈ తుఫాన్ కారణంగా నష్టం చేకూరిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా అధికారులు ఈ విషయంలో స్పందించాలని వారు కోరారు.

## సంగం ఆనకట్ట(బ్యారేజి) జలకళ

**సంగం డిసెంబర్ 6 ప్రభాతవార్త** మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో సంగం బ్యారేజికి జలకళ సంతరించుకుంది. సంగం బ్యారేజికి బీరాపేరు, బొగ్గేరు, పైతట్టు ప్రాంతాల నుండి 8 వేల క్యూసిక్కులు బ్యారేజి వద్దకు చేరుకుంటున్నాయి. 2వేల 5 వందల క్యూసిక్కులు మాత్రం కనిగిరి రిజర్వాయర్‌కి వదిలి మిగిలిన వరద నీటిని యదాతదంగా కిందకి వదిలి వేస్తున్నారు. సంగం బ్యారేజి వద్ద జలకళను చూసేందుకు ప్రజలు తరలివస్తున్నారు.



# తుపాను ఎఫెక్టు.. కోలుకోని నెల్లూరు

## అంధకారంలో పలు ప్రాంతాలు





**నెల్లూరు కార్పొరేషన్, డిసెంబర్6, ప్రభాతవార్త** నాలుగు రోజులుగా తుపాను వల్ల కురిసిన వర్షానికి.. ఈదురుగాలులకు నెల్లూరు నగరంలో తీవ్ర నష్టం వాటిల్లింది. నగరవాసులు తాగునీరు లేక.. రవాణాసౌకర్యం లేక.. కరెంటు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మంగళవారం ఉదయం నుంచి తుపాను తీరందాటడంతో వర్షం ఆగింది. అంతకుముందు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఆత్మకూరు బస్టాండు, రామలింగాపురం, మాగుంటలే అవుట్ అండర్ బ్రిడ్జిలు వర్షపునీటితో నిండిపోయాయి. పలు వాహనాలు సైతం నీళ్లల్లో నిలిచిపోయాయి. ఎన్నడూలేనివిధంగా మాగుంటే లే అవుట్ ప్రాంతం జలమయం అయింది. బ్రిడ్జిల నుంచి రెండు రోజులు పూర్తిగా రాకపోకలు నిలిచిపోయాయి. మంగళవారం మధ్యాహ్నం నుంచి రాకపోకలు పునరుద్దరించారు. లీలామహల్‌సెంటర్, ఆత్మకూరు బస్టాండు, వేదాయపాళెం, రెవెన్యూకాలనీ, బుజబుజనెల్లూరు, శివగిరి కాలనీ తదితరప్రాంతాలు జలమయం అయ్యాయి. పలుప్రాంతాల్లో ఇంకా రోడ్డుపై మురుగు అలాగే ఉంది. ఇదిలా ఉంటే నెల్లూరు, రూరల్‌లోని కొన్ని ప్రాంతాలు ఇంకా అంధకారంలో ఉన్నాయి. చెట్లు విరిగిపడి కరెంటు తీగలు తెగిపడి మూడు రోజులు అవుతున్నా ఇంతవరకు విద్యుత్‌సరఫరా పునరుద్దరించలేదు. నెల్లూరు ప్రధాన సెంటర్లయిన హరినాథపురం, బీవీనగర్, ఆర్టీఓ ఆఫీసు ప్రాంతాలు మూడు రోజులు అంధకారంలో ఉన్నాయి. బుధవారం సాయంత్రం కొన్ని ప్రాంతాల్లో పునరుద్దరించారు. వేదాయపాళెం, అయ్యప్పగుడి, ఏకే నగర్, శివారు కాలనీలు ఇంకా అంధకారంలో ఉన్నాయి. తాగునీరు లేక చిన్నరులు, వృద్ధులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. విద్యుత్‌లేని ప్రాంతాలోన్ల విద్యుత్‌శాఖ అధికారులకు ఫోన్ చేసినా స్పందించడం లేదు. ఈదురుగాలులకు పడినన చెట్లు ఎక్కడివి అక్కడే వదిలేని ఉన్నారు. మంగళవారం ఉదయం నుంచి వర్షం, గాలి లేకపోయినా.. ఇంతవరకు విద్యుత్ పునరుద్దరించకపోవడం ఏమిటని ప్రజలు విద్యుత్‌శాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తుపానుపై అప్రమత్తంగా ఉండాలని 10 రోజులు నుంచి కలెక్టర్ అధికారులను హెచ్చరిస్తున్నా.. విద్యుత్‌శాఖ అధికారులు విఫలమయ్యారని నగరవాసులు మండిపడుతున్నారు. వర్షం లేకపోతేనే ఇంతవరకు రాలేదని.. ఇంక ఎన్ని రోజులు అంధకారంలో ఉండాలని ప్రశ్నిస్తున్నారు. ఇదిలాంటే వేదాయపాళెం తదితర ప్రాంతాల్లో వాటర్ క్యాను 30 నుంచి 70 రూపాయలు విక్రయిస్తున్నారు. సోమవారం, మంగళవారం సెల్‌ఫోన్ చార్జింగ్ పెడితే కొంతమంది 100 నుంచి 200 రూపాయలు కూడా వసూలు చేశారు. కరెంటు లేక పెట్రోల్, డీజిల్‌కి కూడా అవస్థలు పడ్డారు. జిల్లాకేంద్రంలోనే ఇలా ఉంటే పల్లెల్లో పరిస్థితి ఏమిటని నగరవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో మంత్రి కాకాణి సుడిగాలి పర్యటన






**వెంకటాచలం డిసెంబర్ 6 ప్రభాతవార్త** వెంకటాచలం మండలంలోని మీచాంగ్ తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి సుడిగాలి పర్యటన చేశారు. మండల పరిదిలోని తిక్కవరప్పాడు గ్రామంలో గ్రామంలో నీటి మునిగిన పంట, పొలాలను, నారుమళ్లను మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పరిశీలించారు. గూడ్లూరువారిపాళెం, తిరుమలమ్మపాళెం గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారి నీటిల్లో మునిగి, రాకపోకలకు అంతరాయం కల్గడంతో మంత్రి కాకాణి ట్రాక్టర్‌లో, బోటు ద్వారా ప్రయాణం చేసి అక్కడి పరిస్థితులను తెలుచుకోని ప్రజలకు, గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా నిత్యవసర సరుకులు, అందజేశారు. పునరావస కేంద్రాల్లో ఉండే ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అదికారులు చర్యలు చేపట్టాలని అదికారులను మంత్రి అదేశించారు. త్వరలో తిరుమలమ్మపాళెం బిడ్జి నిర్మాణం సిఎం దృష్టికీ తీసుకోని వెళ్లడం జరిగిందని త్వరలో బిడ్జి నిర్మాణానికి టెండర్లు పిలుస్తామని వెల్లడించారు. నష్టపోయిన పంటను అంచనాలు తయారుచేసి పరిహారం అంద.ఏస్తామన్నారు. నీటి మునిగిన నారుమల్లుకు 80 శాతం సబ్బిడితో విత్తనాలు అందజేస్తామన్నారు.

**ఘనంగా అంబేద్కర్ వర్ధంతి**

మండల పరిదిలోని ఇస్కపాళెంలో గ్రామంలో అంబెద్కర్ విగ్రహనికి పూలమాలు వేసి మంత్రి కాకాణి గోవర్దన్ నివాళ్లర్పించారు. అంబెద్కర్ చేసిన సేవలు గురించి మంత్రి వివరించారు.

# పునరుద్ధరణ పనులను వేగవంతం చేయండి

**నెల్లూరు కార్పొరేషన్, డిసెంబర్6, ప్రభాతవార్త** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని వివిధ అండర్ గ్రౌండ్ బ్రిడ్జిలలో చేరిన వర్షపు నీటిని తొలగించి, రోడ్లపై వర్షపు నీటి వల్ల ఏర్పడిన మట్టి తిన్నెలను త్వరగా తొలగించి రవాణా సౌకర్యాన్ని పునరుద్ధరించాలని కమిషనర్ వికాస్‌మర్మత్ అధికారులను ఆదేశించారు.

స్థానిక మానుగుంట లేఔట్ అండర్ బ్రిడ్జి వద్ద జెసిబి యంత్రాల సాయంతో జరుగుతున్న పూడికతీత, వరదనీరు తొలగింపు పనులను అధికారులతో కలిసి కమిషనర్ బుధవారం పర్యవేక్షించారు.




ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అండర్ గ్రౌండ్ బ్రిడ్జిలలో చేరిన వరదనీటిని మోటర్ల సహాయంతో ఎప్పటికప్పుడు తోడి వేస్తామని తెలిపారు.

అదేవిధంగా అన్ని ప్రధాన ప్రాంతాల్లో రోడ్లపైకు చేరిన వరదనీటిని తొలగించేందుకు అవసరమైన పూడికతీత పనులు, కాలువల ఏర్పాట్లను యుద్ధప్రాతికన చేపట్టి పూర్తిచేయనున్నామని ప్రకటించారు. ఈ కార్యక్రమాల్లో నగర పాలక సంస్థ ఇంజనీరింగ్, శానిటేషన్ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన సిపిఎం బృందం

**నెల్లూరు, డిసెంబరు6 ప్రభాతవార్త-విద్య** నగరంలో తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టంలో అధికారులు పూర్తిగా విఫలం చెందారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబురావు, రాష్ట్ర కమిటి సభ్యులు కె.ఉమామహేశ్వరరావులు పేర్కొన్నారు. బుధవారం నెల్లూరు నగరానికి విచ్చేన వారు జిల్లా సిపిఎం పార్టీ సభ్యులతో కలిసి తుఫాను ప్రభావిత ప్రాంతాలైన 53,54 డివిజన్ల పరిధిలోని గాంధీగిరిజన కాలనీ, జనార్ధన్‌రెడ్డి కాలనీ, నల్లకాలువ సెంటర్, తదితర ప్రాంతాల్లో పర్యటించారు. తుఫాను తీవ్రతపై జిల్లా ఉన్నతాధికారులతోపాటూ అధికారులకు కూడా ముందస్తు సమాచారం ఉన్నా నివారణ చర్యలు నామమాత్రంగానే తీసుకోవటం జరిగిందన్నారు. తుఫాను తీవ్రత తగ్గి రెండు రోజులు గడుస్తున్నా జిల్లా కేంద్రమైన నెల్లూరు నగరంలో పూర్తిస్థాయిలో కంరెటు పునరుద్దించలేకపోవటం అధికారుల నిర్ల్షక్ష్యానికి అద్దం పడుతుందన్నారు. ఇంకా అనేక ప్రాంతాల్లో ప్రజలు నీళ్లలోనే నివసిస్తున్నారని, అరకొరగా ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాల్లో కనీస సౌకర్యాలు కూడా కల్పించలేదన్నారు. వీరిని మూడు పూటలా బోజనం కూడా సరిగ్గా పెటడ్డం లేదని బాధితులు వారి గోడును తమకు వినిపించారని పేర్కొన్నారు. అనేక ప్రాంతాల్లో



విద్యుత్‌లేక, తాగేందుకు మంచినీరు కూడా లేక నానా ఇబ్బందులు పడుతున్న దృశ్యాలు తమను తీవ్రంగా కలచి వేశాయన్నారు. జిల్లాలోని అధికారులతోపాటూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వారి వారి కార్యాలయాలు వదిలి ప్రజల్లోకి రావాలని, ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తే తప్ప తీవ్రత అర్ధంకాదన్నారు. తుఫాను సహాయం కోసం 5000 కోట్లు మంజూరు చేయ్యాలని కేంద్రంపై ఒత్తిడి తేవాలన్నారు. బాధితులను తక్షణ సాయం కింద ఓక్కో కుటంబానికి రూ.5000, బియ్యం పప్పులు ఉచితంగా అందించాలన్నారు. పాకిక్షంగా దెబ్బతిన్న ఇండ్లకు రూ.10000వేలు, పూర్తిగా దెబ ్బతిన్న ఇండ్లకు రూ.25వేల నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. అధికారుల నిర్లక్ష్యానికి నిరసనగా బాధితులతో కలిసి ధర్నాందోళణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, కత్తి శ్రీనివాసులు, నాగేశ్వరావు, మస్తాన్‌బీ, దయాకర్, పద్మ, మూలం ప్రసాద్, వెంకటేశ్వర్లు, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు చైర్మన్ పుట్టా దంపతులు ఆహారం పంపిణి



**బుచ్చి డిసెంబర్ 6 ప్రభాతవార్త :** తుఫాన్ ప్రభావంతో పనులు లేక ఇబ్బందులు పడుతున్న పేద ప్రజలకు 13 వవార్డు కౌన్సిలర్ పుట్టా లక్ష్మీకాంతమ్మ, జొన్నవాడ దేవస్థానం చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు ఆహరం పంపిణి చేశారు. అనేక మంది ఎస్సి, ఎస్టి కాలనీ వాసులకు, వారి పిల్లలకు బోజనం పంపిణి చేశారు. కొంతమందిని పునరావాసాలకు తరలించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది ఉన్నారు.

## గిరిజనులకు నిత్యవసర సరుకులు పంపిణీ



**సైదాపురం, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** మండల పరిధిలోని చీకవోలు గ్రామంలో గిరిజన కాలనీలో తుఫాన్ ప్రభావంతో ఇబ్బందులు పడ్డ వారిని అధికారులు గుర్తించి సుమారు 5 కుటుంబాలకు రూ.2500 నగదు, బియ్యం, నిత్యవసర సరుకులను బుధవారం గ్రామ సర్పంచ్ బట్టా వెంకటయ్య చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు సింహ వివేక్‌రెడ్డి, తోట శంకర్‌రెడ్డి, వీఆర్వో రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## అంటు వ్యాధులు ప్రబలకుండా చర్యలు

**వరికుంటపాడు, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** తుఫాన్ ప్రభావంతో గ్రామంలో రోడ్లపై చెత్త, నీరు చేరడంతో మహ్మదాపురం గ్రామ సర్పంచ్ జయంపు నారాయణమ్మ ఆధ్వర్యంలో ప్రత్యేక శానిటేషన్ పనులను చేపట్టారు. మహ్మదాపురం ,గొల్లపల్లి గ్రామల్లో వీధి వీధినా బ్లీచింగ్ చల్లించడంతో పాటు, దోమలు వ్యాప్తి చెందకుండా నివారణ మందులను పిచికారి చేయించారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పరిసరాల పరిశుభ్రతను పాటించాలనీ అప్పుడే అంటు వ్యాధులు ప్రబలవని ఆమె ప్రజలకు సూచించారు.



## నిరాశ్రయులకు తక్షణ సాయం....




**వరికుంటపాడు, నవంబర్ 30, ప్రభాతవార్త :** తుఫాన్ ప్రభావంతో ఇబ్బందులు పడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో ఉన్న వారికి ప్రభుత్వం అందజేసిన తక్షణ సాయం లో భాగంగా నగదును తహశీల్ధార్ నేలపాటి మల్లికార్జున, కాంచెరువు గ్రామ సర్పంచ్ మందలపు మల్లిశ్వరి లు భాధితులకు అందజేశారు. బుధవారం మండలంలోని కాంచెరువు గ్రామంలోని షెల్టర్ లో 13 కుటుంబాలకు, మరియు గొల్లపల్లి ఎస్టీ కాలనీ 11 కుటుంబాలకు నగదు అందజేశారు. కుటుంబంలో ఒకరు ఉంటే వెయ్యి రూపాయలు, ఇద్దరూ ఉంటే 2 వేలు రూపాయలు, అంతకంటే ఎక్కువ మంది ఉంటే 2500 రూపాయలను ప్రభుత్వం మంజూరు చేయగా ,జిల్లా కలెక్టర్ మరియు కందుకూరు సబ్ కలెక్టర్ ఆదేశాల మేరకు తహశీల్ధార్ నేలపాటి మల్లికార్జున నిరాశ్రయులకు అందజేసి, అవసరమైన నిత్యవసర సరుకులను తెచ్చుకొని తమ జీవనాన్ని కొనసాగించాలనీ సూచించారు. ఈ కార్యక్రమములో విఆర్ఓ లు ఆంతోనిబాబు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులకు దుప్పట్లు అందజేసిన కాకర్ల



**వరికుంటపాడు, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** మిచౌంగ్ తుఫాన్ కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్న గిరిజనులకు తాను అండగా నిలుస్తానంటూ కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కాకర్ల సురేష్ మరోసారి తన సేవా గుణాన్ని చాటుకుంటు దుప్పట్లను అందజేశారు. మండలంలోని గణేశ్వరపురం గ్రామంలో ఉన్న 30 కుటుంబాల గిరిజనులు తుఫాన్ వలన ఇబ్బందులు పడుతుండగా సమాచారం అందుకున్న కాకర్ల సురేష్ నేరుగా వారి వద్దకు వచ్చి వారికి చలి నుండి రక్షణ కల్పించే విధంగా అవసరమైప దుప్పట్ల ను పంపిణీ చేశారు. వారికి ఎలాంటి సహాయం కావాలన్న తనను సంప్రదించాలనీ వారికి సూచించారు. ఈ కార్యక్రమములో పేరం సుధాకర్‌రెడ్డి, బోనముక్కల మహేంద్ర, పేరం శ్రీనివాసులు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి



**అనుమసముద్రంపేట, డిసెంబర్6, ప్రభాతవార్త :** ఏఎస్‌పేట తహసిల్దార్ కార్యాలయంలో బుధవారం బాబాసాహెబ్ అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక తహసిల్దార్ వి.లక్ష్మీనర్సింహ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా తహసిల్దార్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ రచయిత బాబాసాహెబ్ అంబేద్కర్ సమాజంలో అందరూ సమానం అంటూ తెలుపుతూ రాజ్యాంగాన్ని రచించారని ప్రస్తుతం ఆ రాజ్యాంగాన్ని అందరూ అమలు చేస్తున్నారన్నారు. అలాంటి మహనీయులు అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలన్నారు. ఈకార్యక్రమంలో సర్వేయర్ అజీజ్, ఎఎస్ఓ రాజేంద్ర, కంప్యూటర్ ఆపరేటర్ విశ్వ, విఆర్ఒలు ఎం.హజరత్తయ్య, మీరావలి, సాయికిరణ్, విఆర్ఎ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పేదల ముఖాల్లో చిరునవ్వులు చూడాలన్నేదే మోడి లక్ష్యం



**అనుమసముద్రంపేట ,డిసెంబర్6, ప్రభాతవార్త :** దేశంలోని పేద బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా అనేక పథకాలను ప్రవేశపెట్టి వారి కళ్ళల్లో వెలుగులు చూడాలన్న సంకల్పంతో ప్రధానమంత్రి నరేంద్రమోడి పనిచేస్తున్నారని భారతీయ జనతాపార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మల్లిఖార్జున్‌రెడ్డి పేర్కొన్నారు. ఏఎస్‌పేట మండల కేంద్రంలో 1,2 సచివాలయాల్లో సంకల్పయాత్ర కార్యక్రమాన్ని ఎంపిడిఒ ఎం.భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పేదల ఆర్థికాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. దేశ ప్రజల కోసం 134పథకాలు మోడి ప్రవేశపెట్టారని అందులో ప్రధానమైన ఉజ్వల గ్యాస్, రైతుసమన్, డ్రోన్లు తదితర అనేక పథకాలు ఉన్నాయన్నారు. బిజెపి కిసాన్‌మోర్చా జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ 2014 నుంచి 23 వరకు పది సంవత్సరాల కాలంలో కేంద్రప్రభుత్వం 100కుపైగా పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు సేవ చేస్తుందన్నారు. దేశంలోని 80కోట్ల మందికి ఉచిత బియ్యం అందిస్తూ ఆయుష్మాన్ హభారత్ ద్వారా 5లక్షల రూపాయల వరకు ఎలాంటి ఫీజపు లేకుండా ఉచితంగా వైద్యసౌకర్యం కల్పిస్తుందన్నారు. గ్రామీణుపాధిహామీ పథకం ద్వారా రోజు కూలి 270రూపాయలకు పెంచి పేదల వలసలను నివారించేందుకు కృషి చేస్తుందన్నారు. ఈసందర్భంగా వైద్యాధికారి సురేష్‌బాబు ఆధ్వర్యంలో మెడికల్ కాంప్ నిర్వహించారు. పొదుపు గ్రూపులకు డ్రోన్‌లకు 10లక్షల రూపాయలవరకుప్రభుత్వం ఇస్తుందన్నారు. అందులో 9లక్షల రూపాయలకు ప్రభుత్వం సబ్సిడీ ఇచ్చి ఒక్క లక్ష మాత్రమే సభ్యులు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ భర్త మైనార్టీ నాయకుడు షేక్ జిలానీబాషా, పంచాయతీ కార్యదర్శి యస్దానిబాష, పంచాయతీ కార్యదర్శి-2 వినాయక్ వ్యవసాయ అధికారి రజని, ఎపిఎం సతీష్, ఎపిఒ నారాయణ, ఇన్‌చార్జ్ ఇఒపిఆర్‌డి భరత్, గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు నజీర్, బిజెపి నాయకులు వీరబ్రహ్మం, పొదుపు మహిళలు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తుఫాన్ బాధితులకు పంటసరుకులు పంపిణీచేసిన ఉప తహసిల్దార్



**చేజర్ల ,డిసెంబర్6, ప్రభాతవార్త :** మండలంలో గత మూడు రోజుల నుండి తుఫాన్ వలన అతి భారీ వర్షాలు కురవడంతోముంపుకు గురైన లోతట్టు ప్రాంతాల్లోని గిరిజన కుటుంబాలకు ఉప తహసిల్దార్ విజయ్ బుధవారం వంటసరుకులు అందజేశారు. ఈసందర్భంగా మండలంలోని చలపనాయుడుపల్లి లో ఉన్న 14గిరిజన కుటుంబాలకు జిల్లా కలెక్టర్ సూచనల మేరకు ఒక కుటుంబానికి 2500రూపాయల వంట సరుకులు అందజేశారు. వంటసరుకులు బియ్యం, కందిపప్పు , కూరగాయలు, పాలు తదితర సామాగ్రిని అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన కాలనీలో ముంపుకు గురై పూరిగుడిసెల్లో నుండి బయటకు వచ్చేందుకు ఇబ్బంది పడుతున్న వారిని గుర్తించి ప్రభుత్వం తరపున సహాయాన్ని అందజేశారన్నారు. ఈకార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వలేటివారిపాలెంలో శానిటేషన్ కార్యక్రమం

**వలేటివారిపాలెం డిశంబరు 6, ప్రభాతవార్త :** అంటువ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎంపీడీవో రఫీక్ అహ్మద్ ప్రజలకు సూచించారు. ఇటీవల కురిసిన వర్షాల వలన అంటు వ్యాధులు ప్రభలే ప్రమాదం ఉందని ఆయన తెలిపారు. ఇందుకు సచివాలయ శానిటేషన్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇందులో బాగంగా బుధవారం వలేటివారిపాలెంలో ఫాగింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఉపసర్పంచ్ గురిజాల క్రిష్ణయ్య ఆధ్వర్యలో ప్రధాన కూడళ్లలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రఫీక్ అహ్మద్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర భంగా ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో అంటు వ్యాధులు ప్రభలకుండా జాగ్రర్తలు తీసుకోవాలని సచివాలయ సిబ్బందికి సూచించారు.

## లింగపాలెంలో తెదేపా నేత ఇంటూరి

**వలేటివారిపాలెం డిశంబరు 6, ప్రభాతవార్త :** కందుకూరు తెదేపా ఇన్‌చార్జీ ఇంటూరి నాగేశ్వరరావు బుధవారం మండలంలోని లింగపాలెం విచ్చేశారు. తెదేపా కార్యకర్త గొర్రెపాటి శ్రీనివాసరావు తండ్రి తాతయ్య దశదిన ఖర్మకు ఆయన హాజరయ్యారు. మృతుడు తాతయ్య చిత్రపటానికి మండల పార్టీ అధ్యక్షుడు మాదాల లక్ష్మీనరసింహంతో కలిసి ఆయన పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబసభ్యులకు భరోసా కల్పించారు. ఈ కార ్యక్రమంలో తెదేపా నేతలు వలేటి మధు, మన్నం వెంకయ ్య, గుడ్లూరు, కందుకూరు మండల తెదేపా అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, నార్నే రోశయ్య, గ్రామపార్టీ అధ్యక్షుడు గొర్రెపాటి మాధవరావు తదితరులు ఉన్నారు.

## బి.ఆర్.అంబేద్కర్‌కు ఘనంగా నివాళులర్పించిన పెనుబాపల




**కావలి రూరల్, డిసెండరు 6 ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కావలి రూరల్ మండలం అన్నగారిపాళెం పంచాయతీ నడింపల్లి గ్రామంలో బుధవారం నెల్లూరు పార్లమెంట్ తెలుగుయువత కార్యదర్శి పెనుబాపల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పెనుబాపల మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరు కొనసాగించాలని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాలు ఉన్నత స్థాయిలో వున్నారంటే అది బి.ఆర్.అంబేద్కర్ రాసిన రాజ్యాంగ పుణ్యమేనని తెలిపారు. ఆయన దేశానికి చేసిన సేవలు భావితరాలకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనార్ధన్, నాగూర్, రామకృష్ణ, గోపి, పొట్టి తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ బాధితులకు నిత్యావసర వస్తువులు పంపిణీ



**కావలి రూరల్, డిసెంబరు 6 ప్రభాతవార్త :** పసుపులేటి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ పసుపులేటి సుధాకర్ సహకారంతో బుధవారం కావలి రూరల్ మండలం తుమ్మలపెంట పంచాయతీలో పసుపులేటి బృందం పర్యటించింది. గత మూడు రోజులుగా భారీ వర్షాల వల్ల కరెంట్, మంచినీరు లేక ఇబ్బందులు పడుతున్న వారికి నిత్యావసర సరుకులు, కూరగాయలు పంపిణీ చేసింది. ఈ సందర్భంగా అన్నగారిపాళెం ప్రజలు పసుపులేటికి కృతజ్ఞతలు తెలిపారు. తీర ప్రాంత గ్రామాల్లో ఎవరికి ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ ముందుకు వచ్చి పసుపులేటి సుధాకర్ సహాయ సహకారాలు అందిస్తుంటారని ఆయనకు ఎల్లవేళలా రుణపడి వుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి టీం సభ్యులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌కు ఘనంగా నివాళులర్పించిన జనసేన



**కావలి రూరల్, డిసెంబరు 6 ప్రభాతవార్త :** కావలి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్ సూచనలతో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కావలి ఏరియా వైద్యశాల ఎదురుగా వున్న ఆయన విగ్రహానికి బుధవారం జనసేన పార్టీ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కావలి జనసేన అధికార ప్రతినిధి రిషికేష్, పవన్‌కళ్యాణ్ ఫ్యాన్స్ అధ్యక్షులు, జనసేన నాయకులు ఆలా శ్రీనాధ్, పట్టణ ఉపాధ్యక్షులు నాగార్జునలు మాట్లాడారు. భారతదేశ సామాజిక, రాజకీయ దృశ్యాన్ని రూపొందించడంలో కీలక పాత్ర పోషించిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 65వ సంవత్సరంలో కన్నుమూశారన్నారు. ఆయన ఆశయాలలో ముఖ్యమైనది రాజ్యాధికారం అన్ని వర్గాల వారికి చేరువుకావాలనే సంకల్పంతో ఓటు హక్కు మన ఆయుధమని పార్టీని పవన్‌కళ్యాణ్ స్థాపించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బొడ్డు మాల్యాద్రి, లేటి సురేష్, జ్యోతి ప్రభాకర్, గుంటుపల్లి కృష్ణయ్య, మల్లికార్జున, ప్రవీణ్, జిలాని, షమ్మి, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ రాజ్యాంగాన్ని తిరిగి తీసుకువస్తాం



**కావలి, డిసెంబరు 6 ప్రభాతవార్త :** తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగాన్ని తిరిగి తీసుకువస్తామని తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు తెలిపారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా మాలేపాటి ఆధ్వర్యంలో బుధవారం కావలి ట్రంకురోడ్డులోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాలేపాటి, టిడిపి నాయకులు మాట్లాడారు. అంబేద్కర్ ఆశయాలకు విరుద్దంగా రాజారెడ్డి రాజ్యాంగంతో వైసిపి ప్రభుత్వం పాలన సాగిస్తోందని దుయ్యబట్టారు. దేశంలో ఎక్కడా లేని విధంగా దళితులు, బలహీన వర్గాలపై దాడులు, అఘాయిత్యాలను ప్రోత్సహిస్తూ వారికి అందుతున్న సంక్షేమ పథకాలను రద్దు చేస్తూ అరాచక పాలన చేస్తుందని విమర్శించారు. భారతదేశ రాజ్యాంగాన్ని నిర్మించిన ఆ మహానుభావుడి ఆశయాలను టిడిపి శ్రేణులు ఆచరిస్తారని తెలిపారు. అంబేద్కర్ కృషి వల్లే అంటరానితనం దూరమైందన్నారు. ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతులు వ్యవసాయ శాఖ సలహాలు పాటించాలి



**కోవూరు, డిసెంబరు 6 ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరినాట్లు, నారుమడులు నీట మునిగిన ప్రాంతాలను సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత, మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతిలు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పొలంలో నీటిమట్టం తగ్గిన వెంటనే యూరియా పొటాష్‌ను ఒక్కొక్కటి 20 కిలోల చొప్పున చల్లుకోవాలన్నారు. తెగులు రాకుండా నివారణ కోసం కార్బండిజమ్ ఒక గ్రాము ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు నీటిమట్టం తగ్గించేందుకు ఇసుక కాలువ, యానాదిరెడ్డి కాలువ, రేగడి తూముకు మరమ్మతులు చేయాలని ఈ సన్దర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మీకుమారి, వ్యవసాయ సహాయకులు చాద్వీక, చైతన్య, రైతులు ఉన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన నేతలు



**కోవూరు, డిసెంబరు 6 ప్రభాతవార్త :** కోవూరులోని పడుగుపాడు సహకార సొసైటీలో పనిచేస్తున్న ఉద్యోగి సుకేష్‌రెడ్డి వివాహానికి కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నేతలు జగదీష్, సీతారామ్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, శేఖర్‌స్వామి, ఆంజనేయులు, తదితరులు ఉన్నారు.

## డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళులు

**కోవూరు, డిసెంబరు 6 ప్రభాతవార్త :** కోవూరులోని ప్రధాన రహదారిలో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కు బుధవారం ఆయన వర్ధంతి సందర్భంగా దళిత నేతలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలన్నారు. ఆ మహనీయుడు ప్రసాదించిన హక్కులను ప్రతి ఒక్కరూ కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో దళిత నేతలు ఎన్. బుజ్జయ్య, జె. శివయ్య, కె. ప్రభుదాస్, కొండలరావు, తదితరులు ఉన్నారు.



## రైతులను ప్రభుత్వం ఉదరంగా ఆదుకోవాలి

**కోవూరు, డిసెంబరు 6 ప్రభాతవార్త :** తుఫాన్ వలన కురిసిన భారీ వర్షాలకు వరినాట్లు మునిగి పోయాయని, ఈదురు గాలులకు తమలపాకు, అరటి తోటలు పూర్తిగా దెబ్బతిన్నాయని, కోవూరు నియోజకవర్గంలోని రైతులకు తీరని నష్టం జరిగిందని, ప్రభుత్వం వారిని ఉదారంగా ఆదుకోవాలని టీడీప జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి పేర్కొన్నారు. కోవూరులోని పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా ఈ ప్రభుత్వంలో సాగునీటి కాలువలకు ఆశించిన మేర మరమ్మతులు చేయకపోవడంతో కురిసిన భారీ వర్షాలకు పంటపొలాలు నీట మునిగిపోయాయన్నారు. డెల్టా ప్రాంతంలోని నియోజకవర్గంలో నారుమడులు, నాట్లు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. ఈ తుపాన్ కారణంగా వీచిన గాలులకు అరటి, తమలపాకు తోటలు దెబ్బతిన్నాయన్నారు. వీటితో పాటు రొయ్యలు, చేపల గుంటలు కూడా తెగి సముద్రంలో ఇవి కలిసి పోయి రైతులు కూడా తీవ్రంగా నష్టపోయారన్నారు. తుఫాన్ వలన నష్టపోయిన రైతులను ఆదుకోవడం కోసం ప్రభుత్వం నిబంధనలను పక్కనపెట్టి వారిని ఆదుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు విజయ్, రామారావు, సత్యనారాయణరెడ్డి, గోపాల్, మురళీ, సూర్య, తదితరులు ఉన్నారు.



# ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 67 వర్ధంతి



**బుచ్చి డిసెంబర్ 6 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలో బహుజన సేవా సమితి అధ్యక్షులు పాముల రాఘవయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 67 వ వర్ధంతిని ఘనం గా నిర్వహించారు. జొన్నవాడ రోడ్డు సెంటర్‌లో ఉన్న బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు దళితుల ఆశాజ్యోతి,దళితబాంధవుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని ఆయన ప్రశంసించారు. ఈకార్యక్ర మంలో భాగంగా బుచ్చిరెడ్డిపాళెం హరిజనవాడలో ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. హరిజనవాడలో బహుజనసేవాసమితి గౌరవాధ్యక్షులు వెంకటస్వామి ఆధ్వర్యంలో ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్‌బిఆర్ అంబేద్కర్ ఆశయాలు సాధిస్తామని నినాదాలు చేశారు.ఈకార్యక్రమంలో దళితబహుజన సేవాసమితి అధ్యక్షులు పాముల రాఘవయ్య, బుడతాటి వెంకటస్వామి, పి.వి రమణయ్య, జల్లి వెంకటయ్య, షేర్.మున్నా, అంకులయ్య,రఘునాదరావు, దువ్వూరు నరసింహులు, గంగపట్నం మల్లయ్య, పెంచలయ్య, పాల్గొన్నారు.

# ముంపు బాధితులకు ఆహార పొట్లాలు పంపిణీ



**బిట్రగుంట, డిసెంబరు 6 ప్రభాతవార్త** బోగోలు మండలం విశ్వనాధరావుపేట పంచాయతీలోని రామస్వామిపాళెం గిరిజన కాలనలో వర్షాలకు ఇబ్బందిపడుతూ పస్తులుంటున్న గిరిజనులకు గ్రామ సర్పంచ్ గండూరు మంజుల, ఆమె భర్త, వైసిపి నేత గండూరు శ్రీనివాసులు ఆహార పొట్లాలను సొంత ఖర్చులతో పంపిణీ చేశారు.విఆర్వో మల్లికార్జునరావు, పంచాయతీ కార్యదర్శి మహబూబ్‌బాషాలు పాల్గొన్నారు.

# ఉపాధీ హామిపనులపై విచారణ జరపాలి




**సీతారామపురం డిసెంబర్ 6 ప్రభాతవార్త** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధీహామి పథకాన్ని ప్రజలకు పారదర్శకంగా చేరువ చేసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నప్పటికి మండలంలోని ఉపాధీహామి పనులలో అవినీతి మరకలు,అవకతవకలు జరుగుతున్నాయని గ్రామస్తులు ఆరోపించారు. అందులో భాగంగా జగనన్న లేవుట్‌లకోసం మండలంలోని నెమళ్లదిన్నె పంచాయితీకి చెందిన ప్రజలు భూమిని కేటాయించాలని అప్పటి తహసిల్దారుని కోరగా గంగవరం రెవిన్యూ పరిధిలో ప్రభుత్వ భూమి లేదని చూపించడంతో ప్రజలు నిరాశకు గురైయ్యారు. అయితే పక్క పంచాయితీ అయిన అయ్యవారిపల్లికి చెందిన ప్రజలకోసం నెమళ్ల దిన్నె పంచాయితీలో భూమిని కేటాయించడంతో వివాదం చెలరేగింది.ఈవిషయమై నెమళ్ళదిన్నె పంచాయితీకి చెందిన గ్రామస్తులు తహసిల్దారు కార్యలయానికి పలు మార్లు అర్జీల రూపంలో విన్నవించుకున్నా ఫలితం లేదు. నెమళ్లదిన్నెకు చెందిన గ్రామ ప్రజలు తమ స్వంత గ్రామంలో తమకు భూమిని కేటాయించకుండా పక్క పంచాయితీలకు తమ పంచాయితీలోని భూమిని కేటాయించడం సబబుకాదని వాపోయారు. ఇదిలా వుండగా పక్క పంచాయితీలో జగనన్న లేవుట్‌ల కోసం కేటాయించిన భూమిలో ఉపాధీ పనులను చేపట్టడంతో ఈవివాదరం తెరపైకి వచ్చింది.బుదవారం నెమళ్ల దిన్నె పంచాయితీలోని అయ్యవారిపల్లి పంచాయితీకి చెందిన ఉపాదీకూలి పనులు చేస్తుండగా నెమళ్ల దిన్నె పంచాయితీ గ్రామస్తులు వారిని ప్రశ్నించారు.ఈ విషయమై గ్రామస్తులు ఎంపిడిఓ రంగసుబ్బరాయుడును సంప్రదించగా ఆయన ఫీల్డ్ అసిస్టెంట్‌ను వివరణ ఇవ్వాలని ఆదేశించగా అయ్యవారిపల్లి సర్పంచ్ దుర్గాప్రసాద్‌యాదవ్ ఆదేశాల ప్రకారం పక్క పంచాయితీలో ఉపాధీహామిపనులను చేపట్టిన్నట్లు సమాధానం చెప్పడంతో ఎంపిడిఓ ఆశ్చర్యానికి లోనైయ్యారు.ప్రభుత్వ నిబంధనలు కాదని సర్పంచ్ మాటలు విని ఇతర పంచాయితీలలో ఉపాధీహామి పనులను ఏలా చేపడతారని ఎంపిడిఓ రంగసుబ్బరాయుడు ఫీల్డ్ అసిస్టెంట్‌ను మందలించారు. అదే విధంగా మండలంలోనిప్రతి పంచాయితీలో ఏదో ఒక రూపంలో ఉపాధీ పనులలో అవినీతి జరుగుతుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.దీనిపై గుండుపల్లి పంచాయితీకి చెందిన పలువురు కూలీలు మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ కార్యక్రమంలో కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్లినప్పటికి ఉపాధీహామి పనులలో ఆవినీతి ఆరోపణలు ఎదుర్కుంటున్న అధికారులనే విచారణ అధికారులుగా నియమించడం పట్ల ఉపాధీ కూలీలు నిరాశకు గురైయ్యారు.మండలంలో ఉపాధీహామి పనులలో జరుగుతున్న అవినీతిని బయటకు తీయ్యలేకపోతున్నామని ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి మండలంలో జరుగుతున్న ఉపాధీహామి పనుల ఆవినీతి బాగోతం చిట్టాను బయట పెట్టాలని పూర్తి దర్యాప్తు చేసి అవినీతి పరులను శిక్షించాలని ఉపాధీ కూలీలు కోరుతున్నారు.

# నాలుగో వార్డు ప్రజలకు ఆహార పొట్లాలు



**బుచ్చి డిసెంబర్ 6 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీ పరిధిలో నాలుగో వార్డులో కాలువ గట్టుపైన ,భగత్‌సింగ్ కాలనీలో ఉన్న పేదవారికి చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, సచివాలయాల కన్వీనర్ మోర్ల మురళీ, 14 వవార్డు కౌన్సిలర్ చీర్ల ప్రసాద్‌యాదవ్ వైసిపినాయకురాలు బట్టా ప్రవల్లిక, దళితనాయకులు విల్సన్,భీమతాటి వెంకటరమణయ్య ఆహారపొట్లాలు అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడి ఆదేశానుసారం పేదలకి ఆహారపొట్లాలు అందించి వారిని రెయిన్‌బో స్కూల్‌కి తరలించినట్లు తెలిపారు.

# రైతులకు వ్యవసాయాధికారిణి సూచనలు



**బిట్రగుంట, డిసెంబరు 6 ప్రభాతవార్త** బోగోలు మండలంలో తుఫాన్ వల్ల వరినారుమడులు చేసిన రైతులకు వ్యవసాయాధికారిణి విజయలక్ష్మి పలు సూచనలు చేశారు. ఆమెబోగోలు పంచాయతీలో పర్యటించారు. ఇప్పటికే నారుమడి నీటిలో మునిగి వుంటే పైర్లు కుళ్లిపోయే ఆఆస్కారం వుందని మళ్లీ నారుమడి వేసుకోవాలన్నారు. తక్కువ కాలంలో పండించే వరి సాగు విత్తనాలు నార్లుపోయకుండా వెదజల్లి పంట సాగు చేసుకోవాలని సూచించారు.ఆమెవ్యవసాయ శాఖ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

# బురద రోడ్డుతో అవస్థలు



**బిట్రగుంట, డిసెంబరు 6 ప్రభాతవార్త** బోగోలు పంచాయతీలోని ఆంధ్రాబ్యాంకు నుండి బేతనీయపేట, కప్పరాళ్ళతిప్పకు వెళ్లే మార్గంలో గ్రావెల్ తొలినందున బురదమయంగా వుందని శాశ్వత పరిష్కారం కోసం సిమెంట్ రోడ్డును నిర్మించాలని స్థానికులు అధికారులకు, ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తి చేస్తున్నారు. గతేడాది వర్షాలకు దెబ్బతిన్న ఈ రోడ్డుకు గ్రావెల్ వేయడంతో రొచ్చురొచ్చుగా తయారైందని వారు ఆవేదన చెందుతున్నారు.

# డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కు ఘననివాళి



**నెల్లూరు టౌన్, డిసెంబర్ 6, ప్రభాతవార్త** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురష్కరించుకుని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పీసీసీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తలారి బాల సుధాకర్ బుధవారం నెల్లూరు నగరంలోని వీఆర్సీ కూడలిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుని ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాల సుధాకర్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత సాంఘిక ఉద్యమాల స్ఫూర్తి ప్రధాత, బడుగుల అభ్యున్నతికి నిరంతరం పోరాటం చేసిన యోధుడు భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బిరుదు పొందిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జాతికి చేసిన సేవలను ఆయన కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చేవూరు దేవకుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. పేద వర్గాల కోసం వారి అభివృద్ధి కోసం తన జీవితాంతం శ్రమించిన ఏకైక మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని తలారి బాల సుధాకర్ పేర్కొన్నారు. ఆయన స్ఫూర్తితో మనమందరం ఆయన ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైన ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షులు ఏటూరి శ్రీనివాసులురెడ్డి, తోపులపూడి రూబెన్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ సిటీ ఇన్‌చార్జి షేక్ ఫయాజ్, కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం నాయకుడు గణేష్, మహబూబ్ భాషా, సుజాత, అరవదాసు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌కు మన ఎమ్మార్పీఎస్ నేత శ్రీనివాసులు ఘననివాళి



**నెల్లూరు టౌన్, డిసెంబర్ 6, ప్రభాతవార్త** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురష్కరించుకుని మన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లాల శ్రీనివాసులు నెల్లూరు నగరం కొత్తూరులోని బాబా సాహెబ్ అంబేద్కర్ కాంశ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ దళిత జాతి విముక్తి నేత, నవ భారత్ రాజ్యాంగ నిర్మాత ప్రపంచ భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ని ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరు ఆయన అడుగుజాడల్లో నడవాలని, బాబా సాహెబ్ అంబేద్కర్ బడుగు, బలహీన వర్గాల వారి అభివృద్ధికి అహర్నిశలు చేసిన సేవలను పొల్లాల శ్రీనివాసులు కొనియాడారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రధానంగా యువత కృషి చేయాల్సిన అవశ్యకత ఎంతైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పల్లాల సునీత, కటారి శివ, కొల్లపూడి నరసయ్య, మురళి, అనిల్, తోటపల్లి గూడూరు యూత్ అధ్యక్షులు తాళ్లూరి పృద్వి, పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

# హరిత వృద్ధుల ఆశ్రమంలో న్యాయ విజ్ఞాన సదస్సు



**నెల్లూరుటౌన్, డిసెంబర్ 6, ప్రభాతవార్త** నెల్లూరు నగరం పొదలకూరు రోడ్డులోని హరిత వృద్ధుల ఆశ్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కే.వాణి ఆధ్వర్యంలో బుధవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జీ మాట్లాడుతూ సీనియర్ సిటిజన్ తల్లిదండ్రుల రక్షణ, పోషణ తల్లిదండ్రులను కుటుంబంలోని ఇతర వయోవృద్ధులను వృద్ధాప్యంలో నిర్లక్ష్యం చేయడం హేయకమైన చర్యగా పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ బిడ్డలను ఎంతో కష్టపడి పెంచి ప్రయోజకులు చేస్తారని అన్నారు. ప్రయోజకులను చేసిన తల్లిదండ్రులను వృద్ధాప్యంలో నిర్లక్ష్యం చేయడం ఎంత మాత్రం తగదని ఆమెతో పలికారు. చాలా మంది తల్లిదండ్రులను సీనియర్ పౌరులను వారి బిడ్డలు, బంధువులు నిర్లక్ష్యం చేయడం ఇంటి నుండి బయటకు గెంటి వేయడం జరుగుతుందని, ఇలాంటి వృద్ధుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం రూపొందించడం జరిగిందని స్పష్టం చేశారు. వారి రక్షణ కోసం 2007 సంవత్సరంలో తల్లిదండ్రుల సీనియర్ సిటిజన్ల పోషణ సంక్షేమ చట్టం అమలులోకి వచ్చిందని తెలిపారు. ఈ చట్టం ప్రకారం వృదాప్యంలో తల్లిదండ్రుల పట్ల నిర్లక్ష్యం చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు వారి నుంచి పోషణ ఖర్చులు రాబట్టడం జరుగుతుందని వివరించారు. అనంతరం ఆశ్రమంలో వృద్ధులను ఆమె పలకరించి అక్కడ అందుతున్న ఆహారం, సేవలు ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ జిల్లా న్యాయసేవాధికార సంస్థను సంప్రదించవచ్చని తెలిపారు. రాజ్యలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ గొప్ప భారత రాజ్యాంగ నిర్మాత




**కావలి, డిసెంబరు 6 ప్రభాతవార్త** డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఒక గొప్ప భారత రాజ్యాంగ నిర్మాత అని కావలి న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి మిట్టసల జయప్రకాష్ తెలిపారు. కావలి న్యాయవాదుల సంఘం సమావేశ మందిరంలో బుధవారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం జరిగింది. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి న్యాయవాదులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జయప్రకాష్ మాట్లాడారు. అంబేద్కర్ గొప్ప సంఘసంస్కర్త అని తెలిపారు. బడుగు, బలహీనవర్గాల ఉన్నతికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఎస్.ఎక్స్.కెనడి, ఆర్.పి.ప్రసన్నకుమార్, కాటా సురేంద్రరెడ్డి, జయలక్ష్మి, మసూద, శ్రీనివాసమూర్తి. సునీల్, ఎస్.వి.రాజేంద్రప్రసాద్,వై.వెంకటేశ్వర్లు, చిట్టిబాబు, శ్రీనివాసులు, ఐ.సాయిప్రసాద్, రామకృష్ణ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ చొరవ అభినందనీయం



**కోవూరు, డిసెంబరు 6 ప్రభాతవార్త** : కోవూరు మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, తుఫాన్ కారణంగా కోవూరు పంచాయతీ పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడి ప్రజలు సైతం మంచినీటికి ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో కోవూరు పంచాయతీ పాలకవర్గం, కార్య దర్శి ప్రత్యేకంగా చొరవ తీసు కుని అధికారుల సూచనల మేరకు మోటార్ ప్రాంతంలో ప్రత్యే కంగా జనరేటర్‌ను ఏర్పాటు చేసి ఈ మూడు రోజుల పాటు ప్రజలకు నీటి ఎద్దడి లేకుండా ట్యాంకర్లు ఏర్పాటు చేసి సరఫరా చేయడం అభి నందనీయమని ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ శ్రీనివాసులురెడ్డి అన్నారు. కోవూరులోని తాలూకా కార్యాలయ ప్రాం తంలో ప్రజలు మంచినీటిని అందిస్తున్న ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా వార్డు సభ్యులు అత్తిపల్లి అనూప్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శివకుమార్ ఈ మూడు రోజుల పాటు ఈ ప్రాంతంలోనే ఉండి ప్రజలకు ఎటువంటి అంతరాయం లేకుండా మంచినీటిని సరఫరా చేయడమే కాకుండా ఎక్కడైనా కాలువలు పూడినా, చెట్లు పడినా యుదనదప్రాతిపదికన జేసీబీతో ఆ ప్రాంతాలను ప్రజాప్రతినిధుల సూచనల మేరకు పనులు చేపట్టేలా చర్యలు తీసుకున్నారని , ఇందుకు వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. అదేవిధంగా కోవూరు పంచాయతీ ప్రాంతంలో ఉన్న ప్రధాన కాలువ గత సంవత్సరాలుగా పూడిక తీయకపోవడంతో సిల్ట్ ఎక్కువగా పేరుకుందని పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు ఈఈ దృష్టికి తీసుకురాగా.. దీనికి సంబంధించిన వెంటనే ప్రతిపాదనలు పంపాలని ఏఈ జగదీష్‌కు ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ లీలాప్రకాష్, ఏఈ జగదీష్, ఉపసర్పంచ్ మైనుద్దీన్, తదితరులు ఉన్నారు.

# పిఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువులు పంపిణీ



**బిట్రగుంట, డిసెంబరు 6 ప్రభాతవార్త** బోగోలు మండలం ఏనుగులబావి, కోళ్ళదిన్నె తదితర గ్రామాలలో వర్షాలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులకు పిఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ పసుపులేటి సుధాకర్‌రావు ఆదేశాల మేరకు నిత్యావసర వస్తువుల్ని పంపిణీ చేసినట్లు ట్రస్ట్ సభ్యులు పసుపులేటి వెంకటేశ్వర్లు చెప్పారు.నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఇబ్బందిపడుతున్న వారిని తమ ట్రస్ట్ తరపున ఆదుకుంటామని ఆయన పేర్కొన్నారు.

# బోగోలులో అంబేద్కర్‌కు ఘన నివాళి



**బిట్రగుంట, డిసెంబరు 6 ప్రభాతవార్త** మండల కేంద్రమైన బోగోలులోని అంబేద్కర్ విగ్రహానికి ఆయన వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం ఘనంగా నివాళులర్పించారు. వైసిపి మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు ఆధ్వర్యంలో పార్టీ సీనియర్ నేతలు పి. అంకులయ్య, టి.రమణయ్యనాయుడు,ఎంపిటిసి ఎ.కె.సుందర్‌రాజ్, పార్టీనేతలునివాళులర్పించారు. అలాగే అంబేద్కర్ ఇండియా మిషన్ కావలి డివిజన్ కన్వీనర్ బత్తల రవిచంద్ర, జిల్లా కోకన్వీనర్ కె.సింహాద్రి రావు, గోళ్ళ హరిబాబు. పెంచలయ్య, మోహన్‌బాబు తదితరులు నివాళులర్పించి అంబేద్కర్ సేవలను కొనియాడారు.

# బోగోలులో వై ఎపీ నీడ్స్ జగన్ కార్యక్రమం




**బిట్రగుంట, డిసెంబరు 6 ప్రభాతవార్త** బోగోలు మేజర్ పంచాయతీలోని బిట్-1 సచివాలయ పరిధిలో బుధవారం వై ఎపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు యాదవ్ మాట్లాడుతూ ప్రతి సచివాలయ పరిధిలో దళారీల ప్రమేయం లేకుండా డిబిటి, నాన్ డిబిట్ ద్వారా పలు సంక్షేమ పథకాలు అందించారని కొనియాడారు. దేశంలోనే ఆంధ్ర రాష్ట్రాన్ని సంక్షేమ పథకాలలో అగ్రగామిగా వుంచినందుకు ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డిని మళ్లీ గెలిపించుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని, పార్లమెంటు సభ్యులుగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు, జెడ్పీటీసీ మద్దిబోయిన కీర్తన, సర్పంచ్ పందిపాటి అనిత, ఎంపిటిసి ఎ.కె.సుందర్‌రాజ్, పార్టీ సీనియర్ నేతలు పి.అంకులయ్య, టి.రమణయ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సమసమాజ స్థాపనలో భాగస్వామ్యులవుదాం



**వరికుంటపాడు,డిసెంబర్ 6,ప్రభాతవార్త** : డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ కలలు కన్న సమసమాజ స్థాపనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలనీ తహశీల్దార్ నేలపాటి మల్లికార్జున అన్నారు.బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నమ్మిన సిద్దాంతం ప్రకారం విద్యా వ్యాప్తికి ఉద్యోగులందరు పిల్లలను,తల్లిదండ్రులను చైతన్యం చేయాలని కోరారు.అంబేద్కర్ ఓ కులానికో,వర్గానికో చెందిన వారు కాదని,ఆయన అందించిన రాజ్యాంగం వలనే నేడు అందరూ ఓటు హక్కును,రిజర్వేషన్లను వినియోగించుకుంటున్నామనీ,రాజ్యాంగం ద్వారానే ఓటు హక్కుతో ప్రజలను నేతలుగా ఎన్నుకుం టున్నామనీ,ఇప్పటికైనా అందరు మారి,తమ మనస్థత్వాలను మార్చుకొని అంబేద్కర్ కలలు కన్న సమసమా జ స్థాపనలో భాగస్వామ్యులు కావాలనీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమములో డిప్యూటి తహశీల్ధార్ నర్సా రెడ్డి,ఆర్ఐ సాయి కిరణ్,విఆర్‌ఓలు చెన్నకేశవులు,కేశవ మూర్తి,శేషారెడ్డి,నరసింహ, ఆంతోనిబా బు,మురళి,సర్వేయర్లు పవన్‌కళ్యాణ్,కొండయ్య,సిబ్బంది యాదాల బాలచెన్నయ్య,సుభాషిణి పాల్గొన్నారు.

# 'ఆడుదాం ఆంధ్రా ' కిట్లు పంపిణీ



**వింజమూరు ,డిసెంబర్6,ప్రభాతవార్త** : వింజమూరులోని బాలుర ఉన్నతపాఠశాల క్రీడా మైదానంలో ఈనెల 15వ తేదీ నుండి ప్రారంభం కానున్న 'ఆడుదాంఆంధ్రా' క్రీడలకు సంబంధించి క్రీడా పరికరాలను ఎంపిడిఓ రాజేష్‌బాబు సచివాలయ సిబ్బందికి బుధవారం అందజేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపిడిఓ రాజేష్ ఆధ్వర్యంలో ఆడుదాం ఆంధ్రా పోటీలకు సంబంధించి మండల పరిధిలోని సచివాలయ సిబ్బంది, వ్యాయామ ఉపాధ్యాయులు సమావేశం నిర్వహించారు. ప్రతి సచివాలయం నుండి ఒక్కో ఆటకు రెండు జట్లు వంతున పురుషులు, మహిళలు పాల్గొనేలా చూడాలన్నారు. సచివాలయ స్థాయిలో విజేతలైనవారు మండల స్థాయి, మండల స్థాయిలో విజేతలైనవారు నియోజకవర్గ స్థాయి, నియోజకవర్గ స్థాయిలో గెలుపొందిన వారు జిల్లా స్థాయి , జిల్లాస్థాయిలో గెలుపొందిన వారు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనాలన్నారు. డిసెంబర్ 15నుండి ఫిబ్రవరి 3వరకు క్రీడలు విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు ఎం.ప్రభాకర్‌రెడ్డి, అంజయ్య, తిరుపాల్‌రెడ్డి, ఇఒపిఆర్‌డి శ్రీనివాసరావ్, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దీనజన బాంధవుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్



**కోవూరు, డిసెంబరు 6 ప్రభాత వార్త** : రాజ్యాంగం ద్వారా దేశం లోని ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా జీవించే హక్కు కల్పించిన మహనీ యుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని జిల్లా టీడీపీ ప్రధాన కార్య దర్శి వెంకటేశ్వర్లురెడ్డి కొనియా డారు. కోవూరులోని పార్టీ కార్యాల యంలో బుధవారం ఆ మహనీ యుని 67వ వర్ధంతి సందర్భంగా చిత్రప టానికి పూలమాల వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ దేశమంతా అంబేద్కర్ రాజ్యాం గం అమలవుతున్నా మన రాష్ట్రంలో మాత్రం ఆ రాజ్యాంగానికి అడుగడుగునా తూట్లు పొడుస్తుందన్నారు. అంబేద్కర్ కేవలం కొన్ని వర్గాలకు చెందినవారు కాదని, ఆయన అందరి వాడని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు విజయ్, రామారావు, సత్యనారాయణరెడ్డి, గోపాల్, మురళీ, సూర్య, తదితరులు ఉన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**నెల్లూరు,డిసెంబరు6 ప్రభాతవార్త-విద్య :** జనసేన పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి గనుకుల కిషోర్ ఆధ్వర్యంలో బుధవారం అంబేద్కర్ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలోని స్థానిక విఆర్సి సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గనుకుల మాట్లాడుతు రాజ్యాంగ నిర్మాతగా, బడుగు బలహీలను అభివృద్ధికి జీవితాని ధారపోసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్అని కొనియాడారు. దేశానికి ఆయన చేసిన సేవలు భావితరాలకు స్పూర్తిదాయకమన్నారు. సమాజంలో ఉన్న అసమానతలను రూపు మాపేందుకు, ప్రపంచం గర్వించదగిన రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్కు అందరూ జీవితకాలం కృతజ్ఞులై ఉండాలన్నారు. యువత ఆయన ఆశయసాధనకోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. తమ అధినేత పవన్కళ్యాణ్కుడా అంబేద్కర్ స్పూర్తితో ప్రజలకు సేవచేయ్యాలనే ఆశయంలో రాజకీయాల్లోకి రావటం జరిగిందన్నారు. తమ నాయకులు కొణిదల నాగబాబు, నాదెండ్ల మనోహర్, అజయ్ల సారధ్యంలో పార్టీని బలోపేతం చేసి రానున్న ఎన్నికల్లో విజయం సాధించేందుకు కృషిచేస్తామని, అందరూ తమను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వర, మౌనిష్, కేశవ, ప్రశాంత్గౌడ్, హేమచంద్ర యాదవ్, ఖలీల్, షాజహాన్ తదితరులు పాల్గొన్నారు.



## రైతులను సన్మానించిన ఎస్బిఐ మేనేజర్

**వింజమూరు ,డిసెంబర్6, ప్రభాతవార్త**

ప్రపంచ మట్టిదినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం వింజమూరు ఎస్బిఐ చీఫ్ మేనేజర్ వై.రామకృష్ణ బ్యాంక్ పరిధిలోని ఉత్తమ రైతులను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నేల-నీరు జీవనాధారమన్నారు. మానవ మనుగడ మట్టి, విలువైన అనుసంధానాలపై ఆధారపడి ఉంటుందన్నారు. మన ఆహారంలో 95శాతానికి పైగా ఈ రెండు ప్రాధమి వనరుల నుండి ఉద్భవించాయన్నారు. నేల, నీరు తమ మొక్కల ద్వారా పోషకాలను పోషించడానికి ముఖ్యమైందన్నారు. మన పర్యావరణ వ్యవస్థ ఒకదానితో ఒకటి బంధిస్తుందన్నారు. ఈసహజీవన సంబంధమే మానవ వ్యవసాయ వనరులకు పునాదిగా ఉంటుందన్నారు. వాతావరణంలోని మార్పు మానవ కార్యకలాపాల నేపథ్యంలో మన నేలలు క్షీణిస్తున్నాయని అందువలన మన నీటి వనరులపై అధిక వత్తిడి కల్గిస్తుందన్నారు. నేలకోత సహజ సమతుల్యతను దెబ్బతీస్తుందన్నారు. అన్ని రకాల జీవులకు నీటి చొరబాటు, లభ్యతను తొలగిస్తుందన్నారు. కనీస సాగు పంటమార్పిడి సేంద్రీయ పదార్థాల జోడింపు వంటి నేల నిర్వహణకు రైతులు కృషి చేయాలన్నారు. కాలుష్యాన్ని తగ్గించడం, నీటి చొరబాటు, నిల్వలను మెరుగుపరచడం, జీవ వైవిధ్యాన్ని సంరక్షించాలన్నారు. ఈకార్యక్రమంలో రైతులు , బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.



## అన్నారెడ్డిపాళెం బిసి కాలనీ జలమయం

**సంగం డిసెంబర్ 6 ప్రభాతవార్త :** తుఫాన్ ప్రభావంతో అన్నారెడ్డిపాళెం బిసి కాలనీ జలమయమైంది. అన్నారెడ్డిపాళెం చివరి గ్రామం కావడంతో అనేక గ్రామాల వరద నీరు బిసి కాలనీపైన బడింది. ఇండ్లలోకి నీళ్ళు వచ్చి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతుండడంతో స్పందించిన సెక్రటరీ ప్రవీణఈవిషయాన్ని మండల స్థాయి అధికారుల దృష్టికి, ఇరిగేషన్ అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లిసదరన్ చానల్కి గండికొట్టడంతో కొంతమేర వరద నీరు తగ్గింది. ఏటా వర్షాకాలం వస్తుందంటే అన్నారెడ్డిపాళెం బిసికాలనీ ప్రజలు ఆందోళనకు గురౌతారు. కాలనీని ఆనుకొని వున్న బుడ్డిబాడం డ్రైన్ అనేక సంవత్స రాల నుండి పూడిక తీయ్యనందు వల్ల ఈ పరిస్థితి ఏర్పడింది. పాలకులు స్పందించి బుడ్డిబాడవ డ్రైన్ పూడిక తీయించాల్సి న అవసరం ఎంతైనా వుంది. ఈకార్యక్రమంలో మక్తాపురం సెక్రటరీ అరుణ, కాలనీ వాసులున్నారు.



## కావాలి కాలువకు నీరు విడుదల చేయ్యాలంటు వినతి



**సంగం డిసెంబర్ 6 ప్రభాతవార్త :** సంగం మండలం కావలి కాలువ కింద ఆయకట్టు ఉన్న రైతాంగం తమ కాలువ కింద సాగునీరు విడుదల చేయాలని రైతులు తహసిల్దారు నాగరాజుకి వినతి పత్రం సమర్పించారు. ప్రస్తుతం కురిసిన వర్షాలకు బ్యారేజికి, డ్యామ్కి కూడా నీళ్ళు వస్తున్నాయని తమ కాలువ కింద కూడా సాగునీరు విడుదల చేయాలని వారు వినతి పత్రం అందజేశారు.

## హాట్సాప్ టు ఆత్మకూరు ఆర్డిఒ

**సంగం డిసెంబర్ 6 ప్రభాతవార్త** : తుపాన్ ప్రభావంతో పేదవారు ఎవ్వరు ఇబ్బంది పడకూడదని ఆత్మకూరు ఆర్డిఒ మధులత చూపించిన చొరవకు ప్రతి ఒక్కరు హ్యాట్సాప్ ఆర్డిఒ అంటు ఆమెను అభినందించారు. సంగం మండలం తరుణవాయి గ్రామంలో ఏర్పాటు చేసిన పునరావస కేంద్రాలను ఆమె అర్ధరాత్రి పరిశీలించారు. స్వయంగా ఆమె వారికి ఆహారపదార్దాలు వడ్డించారు. వారు బోజనం చేస్తున్న సమయంలో చంటిబిడ్డను సైతం ఎత్తుకొని అందర్ని ఒకింత ఆశ్చర్యానికి గురిచేశారు. సంగం మండలం ఎక్కువ పెన్నానది ఒడ్డున వున్న గ్రామాలు కావడంతో ఎప్పటికప్పుడు తహసిల్దారు నాగరాజుతో కలిసి సిబ్బందికి సూచనలు ఇస్తు ప్రజలను పునరావసాలకు తరలించారు. అర్ధరాత్రిలో సైతం ఆర్డిఒ గ్రామాలలో పర్యటించి అధికారులను అప్రమత్తం చేయడం, ప్రజలను పునరావాసాలకు తరలించడం అందరు ఆమెను అబినందించారు.



## ఉదయగిరిలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు నిర్వహించిన మేకపాటి

**ఉదయగిరి, డిసెంబర్6, ప్రభాతవార్త :** నియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరి లోని పలు ప్రాంతాలలో ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్రెడ్డి విస్తృత పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయగిరిలోని గండిపాలెం రోడ్డులో గల అంబేద్కర్ భవనాన్ని సందర్శించి అక్కడ ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా వర్ధంతి వేడకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుడు, మహామేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భారతదేశంలో జన్మించడం మనకు గర్వకారణమని ప్రపంచమేధాశక్తి కలిగిన ఇలాంటి వ్యక్తులు అరుదుగా పుడుతుంటారని కానీ అంబేద్కర్ లాంటి మహానుభావుడు మునుముందు రోజులలో ఇంకొకరు ఉండకపోవచ్చని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్ ఆర్పిఎస్ నాయకులు బకీర్ జాషువా, బెజవాడ గురవయ్య, అంబేద్కర్ భవనం, ఎస్సీలకు సంబంధించి స్మశానం లాంటి పలు సమస్యలపై ఆయనకు వినతిపత్రం అందించారు. ఆయన వెంటనే అధికారులను ఆదేశిస్తూ సమస్యను పరిష్కరించాలని సూచించారు. ఆయన వెంట ఉదయగిరి వైసీపీ మండల కన్వీనర్ సీఎం ఓబుల్రెడ్డి, కల్లూరు వెంకటేశ్వర్లు, వైయస్ఆర్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## డికెలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు




**నెల్లూరు,డిసెంబరు6 ప్రభాతవార్త-విద్య :** నగరంలోని స్థానిక డికె ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఇంటర్ బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి, డికె జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆదూరు శ్రీనివాసులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాగం దేశానికి దిక్సూచి అని కొనియాడారు. భావితరాల విద్యార్థులు ఆయను ఆదర్శంగా తీసుకుని భాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ రవీంద్రనాద్, సిబ్బంది కరుణకుమారి, ప్రసన్న , భారతి, లెక్చరర్, వెంకటేశ్వర్లు, రమణారెడ్డి, చంద్రకళ, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. 11వరకు ఇంటర్ పరీక్షా ఫీజుల స్వీకరణ్ మిచౌంగ్ తుఫాను కారణంగా రాష్ట్రంలోని అనేక జిల్లాలో కళాశాలలకు సెలవులు ప్రకటించిన నేపద్యంలో 2024 ఇంటర్ పబ్లిక్ పరీక్షల్లో పాల్గొన దలచిన విద్యార్థులు వారి ఫీజులను ఈనెల 11వ తేదీ లోపు ఎటువంటి అపరాధ రుసుము లేకుండా చెల్లించవచ్చని ఆర్ఐఓ శ్రీనివాసులు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. తుఫాను కారణంగా ఫీజుల చెల్లింపు తేదీలను పొడిగించటం జరిగిందని, విద్యార్థులు ఈ అవకాశాని న్ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## నిత్యనూతన దార్శనికుడు డాక్టర్ అంబేద్కర్

**వింజమూరు, డిసెంబర్6, ప్రభాతవార్త :** ప్రపంచ మేధావి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నిత్యనూతన దార్శనీకుడని జిల్లా విశ్రాంత వైద్యాధికారి , ప్రనముఖ చిన్నపిల్లల వైద్యనిపుణుడు డాక్టర్ మాశిలామణి పేర్కొనారు. బుధవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలను స్థానిక బంగ్లాసెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎడిపిఎస్, ఎమ్మార్పీఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ మాశిలామణి హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ అనే మహనీయుడు లేకపోతే భారతదేశం ప్రజాస్వామిక దేశంగా ఉండేదికాదన్నారు. దేశంలోని అన్ని వర్గాల ప్రజలు నేడు సుభిక్షంగా జీవిస్తున్నారంటే అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగమే కారణమన్నారు. రోజు రోజుకు నిర్వీర్యమవుతున్న నిమ్నవర్గాల రాజ్యాంగ హక్కుల కోసం దళితులందరూఏకతాటిపై నిలిచి రాజకీయ పార్టీలతో పోరాడాలని పిలుపునిచ్చారు. ఎల్లలు లేని మేధోసంపత్తి కలిగిన అంబేద్కర్ ఆశయాలను అందరూ సాధించాలన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ నల్లగొండ్ల సృజన, ఎడిపిఎస్ నాయకులు గుజ్జుచెన్నయ్య, పెద్దేటి చెన్నయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు పందిటి అంబేద్కర్ మాదిగ, పెద్దేటి నారాయణరావ్, సాదం శ్రీనివాసులు,, సాదం నర్సింహులు, దేగల వెంకటేశ్వర్లు , పెద్దేటి బాలకేశవులు, కాకరకాయల బాలచంద్ర, పెద్దేటి అజయ్, కుందవరపు మాల్యాద్రి , పెద్దేటి బాలచెన్నయ్య, సాదం ప్రవీణ్, గొంగటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## తుఫాన్కు నేలకొరిగిన మొక్కజొన్న పంట



**అనుమసముద్రంపేట, డిసెంబర్6, ప్రభాతవార్త :** మండలంలోని గుడిపాడు పంచాయతీ కొత్తపల్లి గ్రామంలో తుఫాన్ కారణంగా నేలపాలైన సుమారు 300 ఎకరాల మొక్కజొన్న పంట ను బుధవారం మండల రైతుసంఘం నాయకులు పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తపల్లి గ్రామంలో రైతులంతా మొక్కజొన్న పంటను సాగుచేసి ఉన్నారని, . ఎకరాకు 25 నుంచి 30వేల రూపాయల వంతున పెట్టుబడి పెట్టి కష్టపడి సాగుచేశారన్నారు. ఈ పంట వలన 60వేల రూపాయల వరకు నష్టం వాటిల్లిందని రైతులు వాపోతున్నారన్నారు. అధికారులు నష్టాన్ని అంచనా వేసి న్యాయం చేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రైతులకు ఏర్పాటు చేసిన వ్యవసాయ స్థిరీకరణనిధుల నుంచి ఇలా ప్రకృతి వైపరీత్యాల సందర్భంగా జరిగిన నష్టపరిహారం చెల్లించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం ప్రధానకార్యదర్శి మూలివెంగయ్య, కౌలురైతు సంఘం జిల్లా ఉపాధ్య క్షుడు గంటా లక్ష్మీపతి, ఏఎస్పేట మండల రైతు సంఘం ప్రధానకార్యదర్శి జుటూరు వేణుగోపాల్రెడ్డి, ఆత్మకూరు రైతు సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు. అధికారులు స్పందించి నష్టపరిహారాన్ని అందజేయాలని వారు డిమాండ్ చేశారు.

## కోవూరులో ట్రైనీ డీఎస్పీ

**కోవూరు, డిసెంబరు 6 ప్రభాతవార్త :** కోవూరు పోలీస్స్టేషన్లో ట్రైనీ డీఎస్పీ హేమలత రెండు నెలల పాటు శిక్షణ నిమిత్తం బుధవారం కోవూరుకు వచ్చారు. ఈ సందర్భంగా కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ ట్రైనీ డీఎస్పీకి కేసులు, తదితర విషయాలపై పూర్తిస్థాయిలో వివరించారు.



## తుఫాను అంచనాపై అధికారులతో సమీక్షించిన కమిషనర్

**నెల్లూరు కార్పొరేషన్, డిసెంబర్6, ప్రభాతవార్త :** మిచౌన్ తుఫాను ప్రభావానికి నెల్లూరు నగరపాలక సంస్ద పరిధిలో జరిగిన నష్టం అంచనాపై కమిషనర్ వికాస్మర్మత్ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. కార్పొరేషన్ కార్యాలయంలో బుధవారం జరిగిన ఈ సమావేశంలో ఇంజనీరింగ్, రెవెన్యూ, టౌన్ ప్లానింగ్, ఆరోగ్యశాఖ విభాగాల ఉన్నతాధికారులతో కమిషనర్ సమీక్షించారు. నగరవ్యాప్తంగా భారీవర్షాలకు కూలిపోయిన, దెబ్బతిన్న, పాక్షికంగా దెబ్బతిన్న ఇళ్ల వివరాలను పూర్తిగా సేకరించాలని, వారికి అందించాల్సి న నష్ట పరిహారం నివేదికలను సిద్ధం చేయాలని కమిషనర్ సూచించారు. అదేవిధంగా వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు, విద్యుత్వీధి దీపాలకు వాటిల్లిన నష్టం అంచనాలను సిద్ధం చేయాలని కమిషనర్ ఆదేశించారు. వివిధ కాలనీల్లో వర్షపు నీరు చేరి ప్రజల రాకపోకలకు అంతరాయంగా ఉందని, రవాణా సౌకర్యాలు కల్పించడంపై వాటిని ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ శర్మద, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఇంజనీరింగ్ ఎస్ఈ సంపత్కుమార్, డాక్టర్ వెంకట రమణ, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు. ఎన్.డి.ఆర్.ఎఫ్ బృందాలతో తుఫానుపై పర్యవేక్షణ. మిచౌన్ తుఫాను నేపథ్యంలో నెల్లూరునగర వ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలకు కూలిన వృక్షాలు, మంచినీటి సరఫరా, లోతట్టు ప్రాంతాల నుంచి భాదితులను పునరావాసకేంద్రాలకు తరలించడం వంటి వివిధ చర్యలను కేంద్ర ఎన్డిఆర్ఎఫ్ బృందాలతో కలిసి కమిషనర్ వికాస్మర్మత్ మంగళవారం రాత్రి 2.30గంటలకు పర్యవేక్షించారు. స్థానిక పాత మున్సిపల్ కార్యాలయం, బట్వాడీ పాలెం, పరమేశ్వరినగర్, ఎన్ఎస్బోసురోడ్డు, రైల్వేస్టేషన్, మైపాడుగేటు, నవాబుపేట, స్టోన్ హౌస్పేట, చిల్డ్రన్స్ పార్కు, హరినాధపురం, కొండాయపాలెం ప్రాంతాల్లో జరుగుతున్న తుఫానురక్షణ చర్యల్లో కమిషనర్ పాల్గొని బాధితులకు అవసరమైన, తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ప్రధాన వైద్యశాలలో తుఫాను ప్రభావంతో ఆగిపోయిన మంచినీటి సదుపాయం, వాడుక నీటిని సరఫరా చేసేందుకు యుద్ధప్రతిపదికన ట్యాంకర్ల ద్వారా నీటిని ఆసుపత్రికి తరలించారు. ఈ కార్యక్రమాల్లో కమిషనర్తో పాటు ఇంజనీరింగ్, శానిటేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన పోట్లూరి శ్రీనివాసులు

**నెల్లూరు డిసెంబర్ 6, ప్రభాతవార్త-వైద్యం :** రాజ్యాంగ నిర్మాణ సారధి, జన దీన బాంధవుడు, అణగారినవర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా బుధవారం నగరంలోని విఆర్సీ కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఎస్సీమోర్చా ప్రధాన కార్యదర్శి బైరి శ్రీనివాసులు, ఎస్టీమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోట్లూరి శ్రీనివాసులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేష్, చచ్చల ప్రసాద్, ఫణికుమార్, శరవణకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## అణగారినవర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్



**నెల్లూరు డిసెంబర్ 6, ప్రభాతవార్త-వైద్యం :** దేశ రాజ్యాంగ నిర్మాత, అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాతంగి కృష్ణ కొనియాడారు. బుధవారం నగరంలోని టీడీపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో చేజర్ల ఆధ్వర్యంలో అంబేద్కర్ 67వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాతంగి మాట్లాడుతూ పాలకులు తమ ఇష్టానుసారం పరిపాలన కొనసాగించకుండా, ప్రతి పౌరుడికి రాజ్యాంగంతో రక్షణ కల్పించారన్నారు. అంబేద్కర్ కొన్ని కులాలు, కొన్ని వర్గాలకో చెందినవాడుగా కొంత విషప్రచారం జరుగుతోందని, అది నిజం కాదని, ఆయన అందరివాడన్నారు. అంబేద్కర్ ఆశయాలను అమలు చేసి చూపించిన పార్టీ టీడీపీ అన్నారు. దేశమంతా అంబేద్కర్ రాజ్యాంగం అమలు అవుతున్నా, ఈ రాష్ట్రంలో మాత్రం అది అమలు కావడం లేదన్నారు. వైసీపీ రాజ్యాంగంలో పనిలేకుండా తన ఇష్టానుసారంగా వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించాడు. వారి ఆశయసాధనకు ప్రతిఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉయ్యాల జగన్, సూరాబత్తిన రవీంద్ర, పనిగల్ల పెంచలయ్య, వెంకటశేషు, దారా మల్లిఖార్జున, ఎస్కే సిద్ధయ్య, నన్నేసాహెబ్, మారుతి, నాటకరాణి నవీన్, సుబ్రమణ్యం, రవితేజ, బత్తల రాము, బాలసిద్ధయ్య, విజయ్కుమార్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మేకపాటి వ్యవసాయ కళాశాలలో ఘనంగా అంబేద్కర్ ఘన నివాళి



**ఉదయగిరి, డిసెంబర్6, ప్రభాతవార్త:** ఉదయగిరి మండలంలోని శ్రీ మేకపాటి గౌతమ్రెడ్డి వ్యవసాయ కళాశాలలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ టి.గోపికృష్ణ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవనిర్మాణ భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మన దేశానికి దికూచి లాంటి వారని కొనియాడారు. మన దేశానికి ప్రపంచంలోనే అత్యున్నత స్థానం రావడానికి ముఖ్య కారకుడు అంబేద్కర్ అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్మశానానికి స్థలాన్ని కేటాయించిన అధికారులు

**ఉదయగిరి, డిసెంబర్6, ప్రభాతవార్త :** ఉదయగిరి మండలంలోని దుత్తలూరు -సీతారామపురం హైవే నెంబర్ 167బిజి రహదారి విస్తర్ణలో భాగంగా ఉదయగిరి ప్రాంతానికి చెందిన కొన్ని సామాజిక వర్గాల స్మశాన విస్తర్ణలో భాగంగా కోల్పోతున్నామని ఉదయగిరి నియోజకవర్గ సమన్వయ కర్త మేకపాటి రాజగోపాల్రెడ్డికి విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన ఇచ్చిన ఆదేశాలమేరకు ఉదయగిరి ఇన్చార్జి సానా శ్రీనివాసులురెడ్డి తన సిబ్బందితో కలిసి వారికి మరోచోట స్మశానానికి అనువైన స్థలాన్ని సర్వేనెంబర్ 159ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. తమ విన్నపాన్ని మన్నించి వెంటనే అధికారులను ఆదేశించి తమకు స్మశాన స్థలాన్ని కేటాయించిన మేకపాటి రాజగోపాల్రెడ్డికి ఉదయగిరి తహశీల్దార్ సానా శ్రీనివాసులురెడ్డికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విఆర్వో వెంకట్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## గాడాంధకారం

**నెల్లూరు డిసెంబర్ 6, ప్రభాత వార్త-వైద్యం :** మిచౌంగ్ తుఫాను ధాటికి గత మూడురోజులుగా కురిసిన అతి భారీవర్షాలకు రూరల్, నగర నియోజకవర్గాలు జలమయ మయ్యాయి. అనేక ప్రాంతాల్లో విద్యుత్ స్థంబాలు నేలకూలడం, చెట్లు, హోర్డింగులు ఎన్నోచోట్ల విరిగి విద్యుత్ తీగలపై పడడంతో విద్యుత్శాఖ అధికారులు విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. దీంతో కార్పొరేషన్ పరిధిలో గాడాంధకారం నెలకొంది. విద్యుత్శాఖ అధికారులు, ఉద్యోగులు కరంటు పునరుద్ధరణ పనులను యుద్ధప్రాతిపదికన చేపడుతున్నప్పటికి ఇంకా బుధవారం నాటికి కూడా, ఇంకా పలుచోట్ల విద్యుత్ సరఫరాను అందించలేకపోయారు. దీంతో పసిబిడ్డలు, వృద్ధులు అల్లాడిపోయారు. ఒకవైపు విద్యుత్ లేకపోవడం, మరోవైపు దోమలు స్వైరవిహారం చేయడంతో ప్రజలకు కంటి మీద కునుకులేదు, విద్యుత్ అధికారులు వర్షాలు మొదలైన రోజునుంచి అప్రమత్తంగా ఉంటూ సిబ్బందికి సెలవులు సైతం ప్రభుత్వం రద్దు చేసింది. 24గంట లు ఏకధాటిగా మూడు రోజులుగా ప్రజలకు విద్యుత్ సరఫరా అందించేందుకు సుమారు 250 మంది విద్యుత్ అధికారులు, సిబ్బంది పనిచేసినా సకాలంలో అన్ని ప్రాంతాల వారికి కరంటును సరఫరాను పునరుద్ధరించలేకపోయారు. అందుకు ప్రధాన కారణం ఎక్కడికక్కడ చెట్లు, హోర్డింగులు విద్యుత్తీగలమీద పడడమే. పలుప్రాంతాల్లో నీటిలోనే విద్యుత్ స్థంబాలు నేల కూలిపోయాయి.




**మంచినీటికి కటకటపొర్లుకట్ట,** వెంకటేశ్వరపురం, మాగుంటలేఅవుట్, సుందర్యకాలనీ, ఇందిరమ్మకాలనీ, పడారుపల్లి, భగత్సింగ్కాలనీ, మన్సూర్నగర్, జయలలితనగర్, ఇందిరమ్మకాలనీ, వెంకటేశ్వరపురంలోని ఎన్టీఆర్ నగర్, టిడ్కో ఇళ్ళు, గాందీగిరిజన సంఘం బుధవారం కూడా ఇంకా నీటి మునిగిఉంది. ఇలా పలు ప్రాంతాల నీటి మునిగిపోయి ఉన్నాయి. ఒకవైపు విద్యుత్ సరఫరా ఆగిపోవడంతో కార్పొరేషన్ అధికారులు తాగునీటిని సరఫరా చేయలేక చేతులెత్తేశారు. ఇంకోవైపు వాటర్ ఆర్వోప్లాంట్లు కూడా కరంటు సరఫరా నిలిచిపోవడంతో తాగునీటికి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురైయ్యారు. అక్కడక్కడ పనిచేస్తున్న ఆర్వోప్లాంట్ల యాజమాన్యం వాటర్ క్యాన్ నీటి ధరను ఏకంగా రూ.50 చేశారు. సాధారణంగా రూ.10నుండి రూ.20 దొరికే క్యాను నీటిని రూ.50చొప్పున కొనుగోలు చేయలేక పేదప్రజలు అల్లాడిపోయారు. ఇకనైనా అధికారులు స్పందించి అన్ని ప్రాంతాల్లో విద్యుత్ను వెంటనే పునరుద్ధరించాలని ప్రజలు డిమాండ్ చేశారు. సుమారు 10లక్షలుగా ఉన్న కార్పొరేషన్ పరిధిలో దాదాపు 5లక్షలమందికి వరదలతో, కరంటు లేక తీవ్ర ఇబ్బందులకు గురైయ్యారు. ఆ ప్రాంతవాసులను అటు రాజకీయ నాయకులు, అధికారులు కాని పట్టించుకోలేదని వారు వాపోతున్నారు.

**ఏపీ దక్షిణ ప్రాంత పంపిణీ సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె సంతోషరావు** మిచౌంగ్ తుఫాను వరద భీభత్సంతో జిల్లావ్యాప్తంగా రూ. 10కోట్ల మేరకు సంస్థకు నష్టం వాటిల్లింది. విద్యుత్ వినియోగదారులకు సకాలంలో కరంటును అందించేందుకు సోమవారం నుంచి జిల్లావ్యాప్తంగా 1000మంది విద్యుత్ ఉద్యోగులు, సిబ్బంది నిరంతరాయంగా పనిచేస్తున్నారు. కడప నుండి కూడా ప్రత్యేకంగా మరో 70మంది విద్యుత్శాఖ సంబంధించిన సిబ్బందిని పిలిపించడం జరిగిందని తెలిపారు. బుధవారం కూడా పనులు జరుగుతూనే ఉన్నాయి, ఎక్కడ కూడా ఎవరికి నినహాయింపు అనేది లేకుండా సెలవులను సైతం రద్దు చేసి, విధులు నిర్వహించి సకాలంలో ప్రజలకు విద్యుత్ అందించేందుకు చర్యలు చెపట్టాం. బుధవారం సాయంకాలానికి పూర్తిగా ఎక్కడ కరంటు లేదు, అనేది లేకుండా చేస్తాం..

## జనరేటర్‌తో ప్రజలకు త్రాగునీరు




బుచ్చి డిసెంబర్ 6 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని రేబాల పంచాయితీ పరిధిలో నెహ్రునగర్ కాలనీలో ప్రజలు ఇబ్బంది పడకుండా వైసిపినాయకులు పోతిరెడ్డి నాగసుబ్బారెడ్డి మినరల్ వాటర్ ప్లాంట్‌కు జనరేటర్ ఏర్పాటు చేసి ప్రజలకు త్రాగునీటి కష్టాలు లేకుండా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తుఫాన్ వల్ల కరెంటులేక, విద్యుత్‌స్తంబాలు పడిపోయి ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి సూచనలతో జనరేటర్ ఏర్పాటు చేసి వాటర్ ప్లాంట్ నుండి ప్రజలకు త్రాగునీరు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఉమ్మడి కృష్ణారెడ్డి, మస్తాయ్య ,సెక్రటరీ పెంచలశ్యామ్ తదితరులున్నారు.

## తుఫాన్ భీభత్సం,నేలకొరిగిన విద్యుత్ స్తంబాలు



**బుచ్చి డిసెంబర్ 6 ప్రభాతవార్త** తుఫాన్ భీభత్సవంతో ఎక్కడి స్తంభాలు అక్కడ పడిపోయాయి. బుచ్చిరెడ్డి పాళెం మండలంలో అనేక చోట్ల చెట్లు రోడ్డుపైన పడిపోయాయి. కరెంటు లేక త్రాగునీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అనేక చోట్ల 11 కెవి మెయిన్ వైరు తెగిపోవడంతో విద్యుత్ అధికారులు తీవ్ర ఇబ్బం దులు పడ్డారు. బుచ్చిరెడ్డిపాళెం టౌన్‌లో తుఫాన్ మంగళవారం కొంత ప్రాంతానికి, బుధవారం మరికొంత ప్రాంతానికి విద్యుత్ సరఫరా పునురుద్ధించారు. ఈ విషయమై ట్రాన్స్‌కో ఏడి శ్రీనివాసులు, రూరల్ ఏఇ సురేష్ మాట్లాడుతు మండలంలో అనేక చోట్ల స్తంబాలు పడిపోయాయని చెప్పారు. పొలాలో స్తంబాలు నీళ్ళలో పడిపోవడంతో వాటిని తమ సిబ్బందితో కలిసి నానా అవస్థలు పడి మరలా లైన్లు ఏర్పాటు చేసి అనేక గ్రామాలకు విద్యుత్ సరఫరా ఇవ్వడం జరిగిందని చెప్పారు.

## చిరస్మరణీయుడు అంబేద్కర్



ఆత్మకూరు, డిసెంబర్6, ప్రభాతవార్త : నవభారత రాజ్యాంగ నిర్మాత , భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిరస్మరణీయుడని ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నెల్లూరులోని మేకపాటి కార్యాలయంలో అంబేద్క ర్‌చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ రచనా కమిటీ అధ్యక్షుడిగా సేవలందించి ప్రపంచంలోనే అత్యుత్తమ రాజ్యాంగ తయారీలో అంబేద్కర్ కీలక పాత్ర పోషించారన్నారు. జీవితాంతం అణగారిని వర్గాల కోసం పోరాడి వారికి ఆశాజ్యోతిగా నిలిచారన్నారు. ధర్మశాస్త్ర పండితుడిగా , భారతరాజ్యాంగ నిరా మ్రతగా , రాజకీయ నేతగా, స్వతంత్ర భారత తొలి న్యాయశాఖామంత్రిగా దేశానికి అనేక సేవలందించిన అంబేద్కర్ ను అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఆయన స్ఫూర్తితో ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తూ వారి అభ్యున్నతికి కృషి చేశారన్నారు. ఈకార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మీ ఆనందంలో భాగస్వామినవుతా



ఆత్మకూరు ,డిసెంబర్6, ప్రభాతవార్త : వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కష్టాల్లోను, ఆనందంలోను నేను భాగస్వామినవుతానని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆత్మకూరు రూరల్ జెసిఎస్ కన్వీనర్ వల్లభనేని రాజేంద్ర జన్మదిన వేడుకలను నెల్లూరులోని మేకపాటి క్యాంప్‌కార్యాలయంలో శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి సమక్షంలో నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి వల్లభనేని రాజేంద్ర చేత కేక్ కట్‌చేయించి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ప్రతి కార్యకర్తను కుటుంవబ సభ్యునిగా భావిస్తారని ఆయన బాటలో నడిచే మేమందరం మా పార్టీనాయకులు, కార్యకర్తలు, అభిమానులను మా కుటుంబ సభ్యులుగా భావించి వారి ప్రతి సంతోషంలో తోడుగా నిలుస్తామని పేర్కొన్నారు.

## మోచ కులస్థులను ఎస్సీలో చేర్చండి



**ఉదయగిరి, డిసెంబర్6, ప్రభాతవార్త :** మండలకేంద్రమైన ఉదయగిరిలోని యూనియన్ రోడ్డులో గల మోచ కులస్థులకు కులధృవీకరణ పత్రాలు విషయమై ఉదయగిరి తహశీల్దార్ సానా శ్రీనివాసులురెడ్డి విచారణ జరిపారు. ఈ సందర్భంగా వారు తహశీల్దార్‌కు వినతిపత్రం అందిస్తూ 2006 వరకు తమను ఎస్సీ కులంలో వారుగా పరిగణించారని తర్వాత కుల ధృవీకరణపత్రాలు ఇవ్వడం ఆపేశారని ఆయన దృష్టికి తీసుకుని వెళ్లారు. అందుకు సానుకూలంగా స్పందించిన తహశీల్దార్ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్తామని సమస్యను త్వరితగతిన పూర్తి చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట విఆర్వో వెంకట్ తదితరులు ఉన్నారు.

# నష్టనివారణా చర్యలు త్వరితగతిన చేపట్టండి - ఎమ్మెల్యే



ఆత్మకూరు, డిసెంబర్6, ప్రభాతవార్త : మిచౌంగ్ తుఫాన్‌కారణంగా ఆత్మకూరు నియోజకవర్గంలో కురిసిన భారీ వర్షాలకు జరిగిన నష్టాల నివారణచర్యలను త్వరితగతిన చేపటేట్లఆ చూడాలని జిల్లాకలెక్టర్ ఎం.హరినారాయణన్‌ను ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి బుధవారం కలిసి విన్నవించారు. నెల్లూరు కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్‌లో కలెక్టర్‌ను కలిసి నియోజనకవర్గ వరదప్రభావిత ప్రాంతాల వివరాలను, నష్టపోయిన వివరాలను వివరించారు. నియోజకవర్గంలో పొగాకు , మిర్చి, మొక్కజొన్న పంటలతోపాటు వరినారుమడులు దెబ్బతిన్నట్లు పలు మండలాల నుంచి రైతులు తమ దృష్టికి తెచ్చారని, ముఖ్యంగా ఏఎస్‌పేట మండలంలో 350 ఎకరాల్లో మొక్కజొన్న పంట దెబ్బతిన్నట్లు తెలిపారు. మర్రిపాడు, అనంతసాగరం, సంగం, చేజర్ల మండలాల్లో రోడ్లు దెబ్బతిన్నాయని, చేజర్ల, సంగం మండలాల్లో అధికనష్టం జరిగిందని ఈ విషయమై ఆయా శాఖల అధికారులతో మాట్లాడి నష్టపరిహారం అందించేలా చేయాలని, విద్యుత్ స్థంభాలు, రోడ్లు దెబ్బతిన్న ప్రాంతాల్లో వెంటనే పునరుద్ధరణ పనులు చేపట్టేలా చూడాలని విన్నవించారు. పునరావాస కేంద్రాలను సందర్శించిన సమయంలో అక్కడి ప్రజలు అధికారులు తమకు పూర్తి సహకారం అందిస్తున్నారని తెలిపారని, ప్రస్తుతం వర్షాలు తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో నీరు తగ్గిన వెంటనే వారిని ఇంటికి సురక్షితంగా పంపేలా చూడాలని , ముఖ్యమంత్రి సూచించిన విధంగా వారికి నగదు అందజేసే విధంగాచూడాలని కోరారు.

# పేదల సంక్షేమం జగనన్నతోనే సాధ్యం - ఎంపిపి



మర్రిపాడు, డిసెంబర్6, ప్రభాతవార్త : మర్రిపాడు మండలం పొంగూరు సచివాలయంలో బుధవారం ఆంధ్రప్రదేశ్‌కు జగననే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి గంగవరపు లక్ష్మీ శ్రీనివాసులు నాయుడు , మండల కన్వీనర్ బొర్రా వెంకటసుబ్బారెడ్డి, భీమవరం సొసైటీ చైర్మెన్ సోమల మాధవరెడ్డి, ఎంపిడిఒ నాగమణి లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా స్థానిక సచివాలయంలో సమావేశం నిర్వహించి సంక్షేమ పథకాల పట్టికను ఆవిష్కరించారు. అనంతరం వైసిపి జెండాను ఎగుర వేశారు. ఈసందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గడిచిన నాలుగు సంవత్సరాల కాలంలో జగనన్న అమ్మఒడి, వైఎస్‌ఆర్ రైతు భరోసా, ఆసరా, పెన్షన్ కానుక తదితర 25సంక్షేమ పథకాల ద్వారా నేరుగా ప్రజల వద్దకే ప్రభుత్వ పథకాలను అందించేందుకు సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి వాలంటీర్ల ద్వారా లబ్ధిదారులకు ఇంటివద్దకే పథకాలను అందిస్తుందన్నారు. అంతేకాక నవరత్నాలుద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో పేదల సంక్షేమం జగనన్నతోనే సాధ్యమన్నారు. రాబోయే ఎన్నికల్లో విజయం సాధించేందుకు ప్రతి ఒక్కరూ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన పిలుపుని చ్చారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు నిరంతరం కొనసాగాలంటే మళ్ళీ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం రావాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షే మ పథకాల గురించి మండల కన్వీనర్ బొర్ర వెంక ట సుబ్బారెడ్డి వివరించారు. ఈకార్యక్రమంలో స్థాని క సర్పంచ్ అన్నపురెడ్డి రమణమ్మ, ఎంపిటిసి స భ్యులు చిన్న కొండారెడ్డి, స్థానిక వైసిపి నాయకులు ఉర్లగంటి శ్రీనివాసులురెడ్డి, పార్లపల్లి పెద్దకొం డారెడ్డి, పెగళ్ళపాడు సర్పంచ్ శ్రీనివాసులు, కార్యద ర్శి యు.రమేష్, ఎఇ విజయభాస్కర్, విఆర్ఒ లు , వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పొగాకు పంటను పరిశీలించిన పొగాకుబోర్డు అధికారులు



మర్రిపాడు, డిసెంబర్6, ప్రభాతవార్త : మిచౌంగ్ తుఫాన్‌వలన దెబ్బతిన్న పొగాకు పంటను బుధవారం పొగాకు బోర్డ్ రీజనల్ అధికారి లక్ష్మణరావ్, బోర్డు వేలం నిర్వహణాధికారి జి.రాజశేఖర్, బోర్డ్ సిబ్బంది పరిశీలించారు. బోర్డ్ పరిధిలోని గండ్లవీడు, గుండెమడకల, భైరవరం, ముస్తాపురం, డిసిపల్లి గ్రామాల్లో సందర్శించి రైతులకు సూచనలు, సలహాలు అందజేశారు. పంటవేసిన పొలాల్లో నీరు లేకుండా చూడాలని, వీలైనంత త్వరగా పొలంలో మురుగు నీటి వసతికల్పించి నీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. లేత తోటల్లోచనిపోయిన మొక్కల స్థానంలో మళ్ళీ మొక్కలు వేసేలా చూడాలన్నారు. పొలాలు ఆరిన వెంటనే అంతర్ సేద్యం చేసి వేరు వ్యవస్థకు గాలి ప్రసరణ జరిగేలా చూడాలన్నారు. మొక్కలకు కావాల్సిన పోషకాలు అంది పెరుగుదలకు తోడ్పతుందన్నారు. పొగతోటలో తెగుళ్ళు సోకడానికి ఆస్కారం ఉంటుందన్నారు. భూమిలో అధిక తేమ ఉన్నప్పుడు అధిక వర్షాలు పడినప్పుడు గాలిలో తేమ ఎక్కువగా ఉంటే ఆకుమచ్చ తెగులు వస్తుందన్నారు. గత పంటకాలంలో నల్లకాడ తెగులుకనిపించిన పొలాల్లో ను, మురుగునీరు వెంటనే బయటకు పోయే సౌకర్యం లేని పొ లాల్లోను నల్లకాడ తెగులు ఎక్కువగా ఉంటుంది కావున రైతులు వాటికి తగిన మందులను పిచికారీ చేసి పంటలను కాపాడాలని వారు తెలిపారు.

## డాక్టర్ అంబేద్కర్ ఆశయాలు అందరు కొనసాగించాలి



**కావలి, డిసెంబరు 6 ప్రభాతవార్త** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలు అందరు కొనసాగించాలని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. కావలి వైసిపి కార్యాలయంలో బుధవారం బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడారు. బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలను కొనసాగించే విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నారన్నారు. యావత్ ప్రపంచ దేశాలు కొనియాడిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని తెలిపారు. ఆయన గురించి భావితరాలకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. ఆయన వర్ధంతిని, జయంతిని ఘనంగా నిర్వహించుకోవాలని తెలిపారు. భారత రాజ్యాంగం వల్ల అట్టడుగునున్న వారందరూ అభివృద్ధి చెందడం అంబేద్కర్ గొప్పతనమన్నారు. ఆయన ఒక కులానికో, మతానికో చెందిన వారు కాదని ఆయన అందరి వాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎయంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ యాదవ్, వైసిపి పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, వైసిపి నాయకులు కన్లమర్లపూడి నారాయణ, గంధం ప్రసన్నాంజనేయులు, కుందుర్తి శ్రీనివాసులు, చేవూరి కిరణ్‌కుమార్, దావులూరి శ్యామ్‌సన్, పరుసు మాల్యాద్రి, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అల్లూరులో అంబేద్కర్ వర్ధంతి



అల్లూరు, డిసెంబరు 6 ప్రభాతవార్త అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని అల్లూరు పాతబస్టాండ్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద బుధవారం అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎల్లు సాల్మన్‌రాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ చూపించిన మార్గంలో అందరు నడవాలని కోరారు. యువజన సం ఘం సభ్యులు అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పించారు. అరగల రమణయ్య, పొంగు లూరి సుధాకర్, పప్పు సుధాకర్, మానం మాల్యాద్రి, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్ర కిట్లు సిబ్బందికి అందజేత

**అల్లూరు, డిసెంబరు 6 ప్రభాతవార్త** అల్లూరు నగర పంచాయతీ పరిధిలోని అల్లూరులోని సచివాలయాల సిబ్బందికి ఆడుదాం ఆంధ్ర కిట్ల పంపిణీ కార్యక్రమం ఎంపిడివో జ్యోతి ఆధ్వర్యంలో జరిగింది. అల్లూరులోని సచివాలయం 1 ఇవో వరప్రసాద్, సచివాలయం 2 సెక్రటరీ పెనుకొండయ్య, సచివాలయం 3 సెక్రటరీ సుజాత, సచివాలయం 4 సెక్రటరీ హరిలు కిట్లను ఎంపిడిడో జ్యోతి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో క్రీడా ఉపాధ్యాయులు రాజా, చంద్రశేఖర్, ఎంపిడివో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కులరహిత భారతదేశం కోసం పోరాటం చేసిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్



కావలి, డిసెంబరు 6 ప్రభాతవార్త కుల రహిత ఆధునిక భారతదేశం కోసం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ తన జీవితకాలం పోరాటం చేశారని కావలి నియోజకవర్గ బిజెపి కన్వీనర్ సి.వి.సి.సత్యం, పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందంలు తెలిపారు. బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో బుధవారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కావలి ఏరియా వైద్యశాల వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. దళితుల పట్ల నాడు వున్న వివక్షతను రూపుమాపేందుకు ఆయన చేసిన పోరాటం మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు మందా కిరణ్‌కుమార్, పరుసు వెంకటేశ్వర్లు, కంచర్ల మురళీకృష్ణనాయుడు, జలదంకి విజయ్‌కుమార్, కటకం మనోజ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## తుఫాన్ బాధితుల్ని తక్షణమే ఆదుకోవాలి



**బిట్రగుంట, డిసెంబరు 6 ప్రభాతవార్త** బోగోలు మండలంలో తుఫాన్ వల్ల అల్లకల్లోలమైన దళిత, గిరిజను ల్ని తక్షణమే ఆదుకోవాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి డిమాండ్ చేశారు. బోగోలు మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం దళిత, గిరిజనులతో ఆయన ధర్నా నిర్వహించి గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. తుఫాన్ సందర్భంగా ప్రభుత్వం ప్రకటించిన సాయాన్ని వెంటనే అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరి మోహన్‌రావు, చౌటూరి చెంచమ్మ, వేణుంబాక కిష్టయ్య, బత్తిన ఆనందం. పోలయ్య తదితరులు పాల్గొన్నారు.